వ్యాపార రంగం అభివృద్ధికి కృషి



ప్రసంగిస్తున్న నాదెండ్ల మనోహర్, వేదికపై ఆలపాటి రాజేంద్రప్రసాద్, పెమ్మసాని రత్నశ్రీ, రామకృష్ణ తదితరులు

- తెనాలిని వ్యాపార రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుకుందాం
- ఆర్యవైశ్య నేతల ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల, ఆలపాటి
- సొంత ప్రజలకు మంచి చేయాలన్న సదుద్దేశంతో చంద్రశేఖర్ రాజకీయాల్లోకి వచ్చారు : డాక్టర్ పెమ్మసాని సతీమణి రత్నశ్రీ

తెనాలి(మారీసుపేట), ఏప్రిల్ 21: విజయవాడకు దీటుగా తెనాలి ప్రాంతాన్ని వ్యాపార రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుకుందామని, రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థుల గెలుపు తెనాలి ప్రాంత అభివృద్ధికి మలుపు కానుందని జనసేన పీఏసీ చైర్మన్, ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గౌతమ్ గ్రాండ్ హోటల్‌లో ఆర్యవైశ్యులతో బ్రేక్‌ఫాస్ట్ విత్ నాదెండ్ల, పెమ్మసాని కార్యక్రమాన్ని నిర్వహించారు. నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి రత్నశ్రీ, బీజేపీ నాయకులు పాటిబండ్ల రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యాపారులపై అనేక ఆంక్షలు పెట్టి వారిని మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురిచేశారని వ్యాపారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా టాక్సులు పేరుతో వేధింపులు తప్పలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యాపారులందరికీ మంచి జరిగేలా పాలన చేస్తామన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో గత ఐదేళ్లలో వ్యాపారులపై గతంలో ఎన్నడూ లేని విధంగా వత్తిళ్ళు పెరిగాయని, షాపుల్లో చోరీలు జరిగినా కనీసం వాటిని రికవరీ చేసి వ్యాపారులకు అప్పగించిన దాఖలాలు కూడా లేవని ఆరోపించారు. తెనాలి ప్రాంతంలో వ్యాపారాలు గతంలో ప్రశాంత వాతావరణంలో జరిపేవారన్నారు. తెనాలి ప్రాంతంలో ఆర్యవైశ్య సోదరులపై జరిగిన దాడులను అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. దాడుల సంస్కృతి గతంలో తెనాలి ప్రాంతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వివాదాలకు దూరంగా ఉండే ఆర్యవైశ్యులపై కూడా దాడులకు వెనుకాడలేదంటే ఇంతకన్నా దుర్మార్గపు పాలన మరొకటి ఉంటుందో లేదో మీరే ఆలోచించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అండగా ఉంటే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకొని తెనాలిలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుకుందామని పిలుపునిచ్చారు.



రత్నశ్రీ



ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి రత్నశ్రీ మాట్లాడుతూ తన భర్త పెమ్మసాని చంద్రశేఖర్ సొంత గడ్డపై ప్రజలకు మంచి చేయాలన్న సదుద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. ఎక్కడా కూడా కుల, మత తారతమ్యం లేకుండా అందరికీ మంచి జరిగేలా ఆయన పాలన చేయనున్నారని తెలిపారు. ఆర్యవైశ్య సోదరులందరికీ వ్యాపార రంగంలో మరింతగా ముందుకు నడిచేలా ప్రోత్సహించేందుకు పెమ్మసాని ఎక్కడా వెనుకాడబోరని రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా గతంలో స్పీకర్‌గా పనిచేసిన సమయంలో నాదెండ్ల మనోహర్ తెనాలి ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన వంటి నాయకుడు తిరిగి అధికారంలోకి వస్తే తెనాలి రూపురేఖలు మారిపోయి మరింత అభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

తొలుత వేదపండితులు ఆశీస్సులు అందించగా ఆర్యవైశ్య సంఘం తరుపున శ్రీరాం రాజేష్, రమేష్, ఆర్. కోటేశ్వరావు, శ్రీరాం ప్రకాశరావులు అతిథులను దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో చిగురుపాటి శ్రీనివాసరావు, డాక్టర్ శారద, ఎండి. ఖుద్దుస్, ఘట్టమనేని రామకృష్ణ, కేసన కోటేశ్వరావు, పెండ్యాల వెంకట్రావు, సుబ్బారావు, ఇస్మాయిల్, హరిదాసు గౌరి, ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు.



సమావేశంలో పాల్గొన్న ఆర్యవైశ్యసంఘ సభ్యులు, కూటమి పార్టీల శ్రేణులు





రూపెనగుంట్లలో ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, శౌరయ్య తదితరులు

పేదరిక నిర్మూలనే కూటమి లక్ష్యం

- కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణదేవరాయలు
- రూపెనగుండ్లలో ఎన్నికల ప్రచారం..రోడ్ షో
- ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

నకరికల్లు, ఏప్రిల్ 21 : పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి లక్ష్యమని సత్తెనపల్లి నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి మండలం లోని రూపెనగుంట్ల గ్రామంలో కన్నా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. మహిళలు హారతులతో కన్నాకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని వీధులంతా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని, వైసీపీని, జగన్‌ను ఇంటికి పంపాలన్నారు. ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా దుర్మార్గపు పాలనకు చరమగీత పాడాలని కన్నా పిలుపు నిచ్చారు. 22న సత్తెనపల్లిలో తన నామినేషన్ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు.



ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అమలు కావాలంటే టీడీపీ జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పల్నాటి సమగ్రాభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. గోదావరి - పెన్నా నదుల అనుసంధానం, ఇండో ఇజ్రాయేలు ప్రాజెక్టు, పోలవరం పూర్తి, రాజధాని నిర్మాణం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రజలపై పన్నులభారం లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు పలుకుతున్నారన్నారు. రూపెనగుంట్లలో 25 కుటుంబాల వరకు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో తొండపి వెంకటరావు, కంచేటి శేషయ్య, పూర్ణయ్య, బ్రహ్మయ్య, సుబ్బారావు, బద్దుల హరిబాబు, సూదులగుంట్ల పెద్దబ్బాయి, కంచేటి కోటయ్య, కోడెల శ్రీను, మునగాల సోదరులు పలువురు పార్టీలో చేరారు. టీడీపీ ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య సభాధ్యత వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొనికినేని రామకోటేశ్వరరావు, షైనీడీశివన్నారాయణ, కొనికినేని వెంకట అప్పయ్య, దార్ల మునలయ్య, కటికల పుల్లయ్య, దూదేకుల హుస్సేన్‌బీ, సాగి కోటేశ్వరరావు, మొక్కపాటి రామచంద్రరావు, వీరవల్లి నరసింహారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నా సమక్షంలో టీడీపీలో చేరికలు

సత్తెనపల్లి నియోజక వర్గంలోని నకరికల్లు మండలంలో టీడీపీలో చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీ యువనేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఆధ్వర్యంలో రాజుపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూల ధన్వంతరి, పల్నాడు జిల్లా బత్రాజుల సంఘం యువజన అధ్యక్షుడు రాళ్ళబండి పుల్లంరాజులు టీడీపీలో చేరారు. వారికి కన్నా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీలో చేరిన రాజుపాలెం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పూల ధన్వంతరి, తదితరులు

గుర్తు తెలియని మహిళ మృతి

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 21: ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకుంది. నరసరావుపేట మొదటి పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రెండు రోజుల క్రితం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల కేర్ పబ్లిక్ స్కూల్ వద్ద ఓ 50 సంవత్సరాల గుర్తుతెలియని మహిళ అనారోగ్యంతో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. అనంతరం ఆ ప్రాంతంలోని చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న 108 వైద్య సిబ్బంది చికిత్స నిమిత్తం ఆ మహిళను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారన్నారు. రెండు రోజులపాటు చికిత్స పొందిన ఆ మహిళ ఆదివారం మృతి చెందింది. ఆస్పత్రి అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. ఆమె ఊరు, పేరు తెలియ లేదని, ఆచూకీ తెలిసిన వారు నరసరావుపేట పట్టణ వన్ టౌన్ సీఐని సంప్రదించాలని కోరారు.

జగన్‌రెడ్డి దెబ్బకి పరిశ్రమలన్నీ పరార్

- 1587వ రోజుకు రాజధాని రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 21: సీఎం జగన్‌రెడ్డి దెబ్బకి రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలన్నీ పరారైయ్యాయని రాజధాని అమరావతికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు, ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోనలు ఆదివారం నాటికి 1587వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడుతూ, అమరావతిని నిర్వీర్యం చేయటంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పించే రాజధాని అమరావతిలోని ఎలక్ట్రికల్ సిటీ ప్రాంతంలో బయట వారి ఇళ్ల స్థలాలలు అంటూ ఆర్-5జోన్‌ను జగన్‌రెడ్డి క్రియేట్ చేశాడన్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను నిర్వీర్యం చేయటానికి అనేక కుట్రలు పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి ,జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో రైతుల నిరసనలు కొనసాగుతున్నాయి.



బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

వైసీపీ పూర్తిగా ఖాళీ కాబోతుంది..

- టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్

గుంటూరు, ఏప్రిల్ 21 : ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఖాళీ కాబోతోందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ జోస్యం చెప్పారు. ఈ దుర్మార్గపు జగన్ రెడ్డి పాలనలో మోసపూరిత హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో అక్రమాలు, దౌర్జన్యాలు, అవినీతిలో ఆంధ్రప్రదేశ్‌ను మొట్టమొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అన్ని రాష్ట్రాలలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత సైకో ముఖ్యమంత్రిదేనన్నారు. గిరిజనుల 16 సంక్షేమ పథకాలు, దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేసిన రద్దుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. లక్ష బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని నోటికి వచ్చిన మాటలు చెప్పి గిరిజనులను గంజాయి సాగుకి పరిమితం చేసిన ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వం, పనిచేస్తారని పట్టం కడితే తాడేపల్లికే పరిమితం అయ్యారు, కులాల మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజాస్వామ్యాన్ని కుని చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిది. ఇదంతా గమనించిన ప్రజలను ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటూన్నారు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయించుకున్నారు, రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతుంటే వైసిపి ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కేసు



వైసీపీ అభ్యర్థి ఫోటోతో టీ గ్లాసు

చిలకలూరిపేట, ఏప్రిల్ 21: చిలకలూరిపేట పట్టణంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఆదివారం ఒకకేసు నమోదైంది. కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందటంతో మొబైల్ టీంలు కొన్ని టీ స్టాళ్ళ వద్ద తనిఖీ చేశారు. స్థానిక నరసరావుపేట సెంటర్‌లోని పాత వైసీపీ కార్యాలయంకు సమీపంలో ఒక టీస్టాల్‌లో చిలకలూరిపేట వైసీపీ అభ్యర్థి ఫోటో, పేరు తదితర వివరాలు ముద్రించిన పేపర్ టీ కప్పులను కనుగొన్నారు. టీ స్టాల్ నిర్వాహకుడిని పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. అక్కడ సుమారు వెయ్యికి పైగా టీ కప్పులను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చినకాకాని గ్రామంలో ప్రచారం చేస్తున్న అమరావతి జేఏసీ ప్రతినిధులు

అమరావతి అభివృద్ధికే ఓటు వేయండి

మంగళగిరి, ఏప్రిల్ 21: రాష్ట్రాన్ని, అమరావతి రాజధానిని అభివృద్ధి చేయగల సమర్థుడైన నాయకుడికే రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లువేసి గెలిపించాలని అమరావతి జేఏసీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు అమరావతి జేఏసీ సమన్వయ కమిటీ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే వారిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండా లని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిన నేతలను కాకుండా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయగలిగిన అనుభవ జ్ఞులను ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పలు రైళ్ల రద్దు, దారి మళ్లింపు

గుంటూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కాజీపేట-కొండపల్లి మధ్యన మూడో రైలుమార్గం పనుల కారణంగా పలు రైళ్లని రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ రాకేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు .07637 తిరుపతి - సాయినగర్ షిర్డి ప్రత్యేక రైలు ఈనెల28, మే5, 19, నెంబరు. 07638 సాయినగర్ షిర్డి - తిరుపతి రైలు ఈనెల 29, మే6,20 తేదీల్లో రద్దు చేశామన్నారు. నెంబరు. 18519 విశాఖపట్టణం - ముంబై, నెంబరు. 18520 ముంబై - విశాఖపట్టణం రైళ్లను ఈ నెల 28, మే 9, 15, 21 తేదీల్లో గుంటూరు,నడికుడి, పగిడిపల్లి మార్గంలో మళ్లించడం జరుగుతుందన్నారు. నెంబరు. 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈనెల మే 2,3 ,8,9,20, 21 తేదీల్లో, నెంబరు. 18046 హైదరాబాద్- షాలిమార్ రైలు మే 3,4,9,10,21,22 తేదీల్లో, నెంబరు. 17224 సికింద్రాబాద్ - షాలిమార్ మే 21న, నెంబరు. 17205 సాయినగర్ షిర్డి - కాకినాడ మే 21న, నెంబరు. 17206 కాకినాడ-సాయినగర్ షిర్డి మే 4, 22 తేదీల్లో గుంటూరు, పగిడిపల్లిమార్గంలో మళ్లిస్తామన్నారు. నెంబరు. 11019/ 11020 ముంబై-భువనేశ్వర్-ముంబై ఎక్స్‌ప్రెస్‌ని మే 2,3,8, 9,20,21, నెంబరు. 07225 సికింద్రాబాద్ - షాలిమార్ ఈ నెల 29, మే 6, 20, నెంబరు. 07226 షాలిమార్ - సికింద్రాబాద్ ఈ నెల 30, మే 7, 21, నెంబరు. 22849 షాలిమార్ - సికింద్రాబాద్ మే 8, నెంబరు. 22850 సికింద్రాబాద్ - షాలిమార్ మే 10న గుంటూరు, పగిడిపల్లి మార్గంలో మళ్లిస్తామన్నారు. నెంబరు. 18112 యశ్వంత్‌పూర్ - టాటానగర్ రైలుని మే 5, 19 తేదీల్లో విజయవాడ, గుంటూరు, నంద్యాల మార్గంలో మళ్లిస్తామన్నారు. మే 10 నుంచి 15వ తేదీ మధ్యన ఇంటర్‌సిటీ, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లకు మదిరలో నిలుపుదల తొలగించడం జరుగుతుందన్నారు.

23న తెనాలిలో షర్మిల బహిరంగ సభ

తెనాలి అర్బన్, ఏప్రిల్ 21 : ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల బహిరంగ ఈ నెల 23న తెనాలి మార్కెట్ సెంటర్‌లో జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు చెప్పారు. మారీసుపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పొన్నూరు శశి, కర్లపూడి బుల్లియ్య, సిద్దెల రామకృష్ణ, పున్నారావు, ప్రసాద్, శివకుమార్, కోటేశ్వరరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద వెండి స్వాధీనం

తెనాలి రూరల్, ఏప్రిల్ 21: ఎటువంటి అనుమతులతో కూడిన బిల్లులు లేకుండా ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న వెండిని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. శనివారం రాత్రి సమయంలో నందివెలుగు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీల్లో భాగంగా విజయవాడ నుండి తెనాలి వస్తున్న ఆర్టీసీ బస్సులో తనిఖీలు నిర్వహించగా ఓ వ్యక్తి వద్ద దాదాపుగా ఆరున్నర కేజీల వెండి లభ్యమైందన్నారు. వాటికి సంబంధించిన ఎటువంటి బిల్లులు చూపకపోవడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్‌చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రూ.50వేలుకు మించి తీసుకువస్తే తప్పనిసరిగా అందుకు సంబంధించిన బిల్లులు ఉండాలని లేకుంటే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.

ఈతకు వెళ్ళి ఇద్దరు విద్యార్థుల మృతి

- తూబాడు ముస్లిం కాలనీలో విషాదం



సిద్దిక్, అక్తార్‌ల మృతదేహాలు

నాదెండ్ల, ఏప్రిల్ 21: కాలువలో ఈతకు వెళ్ళిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం మృతి చెందటంతో మండలంలోని తూబాడు గ్రామంలో ఆదివారం విషాదం నెలకుంది. తూబాడు - చిరుమామిళ్ళ గ్రామాల మధ్యగల పెద నందిపాడు బ్రాంచ్ కెనాల్‌లో ఈ ఘటన జరిగింది. తూబాడు గ్రామం లోని ముస్లిం కాలనీకి చెందిన షేక్ అబూబాకర్ సిద్దిక్(13), షేక్ అక్తార్(13)లు ఈ ఘటనలో మృతి చెందారు. ఆదివారం సెలవు దినం కావటంతో కాలనీకి చెందిన సుమారు 20 మంది పీబీసీ కెనాల్‌లో ఈతకు వెళ్ళారు. ఈత కొడుతున్న సమయంలో నలుగురు విద్యార్థులు నీటి సుడిగుండంలో పడి గల్లంతవ్వగా అక్కడే ఉన్న పెద్దలు ఇద్దరిని రక్షించారు. అబూబాకర్ సిద్దిక్, షేక్ అక్తార్‌లను కొన ఊపిరితో ఉండగా చిలకలూరిపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని తెలిపారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.



డాక్టర్ సుజాత, కే శివశంకర్‌లను సత్కరిస్తున్న సామినేని, పాలకవర్గ సభ్యులు

కమ్మజన సేవాసమితి సేవలు అభినందనీయం

- ప్రముఖ వైద్యులు గోగినేని సుజాత, ప్రవాసాంధ్రులు కే శివశంకర్
- నూతన భవన సముదాయానికి రూ.25 లక్షల విరాళం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21: ప్రతిభ కలిగిన విద్యార్థులకు అండగా నిలుస్తున్న కమ్మసేవ సమితి సేవలు అభినందనీయమని సిద్దార్థ మెడికల్ కళాశాల, విజయవాడకు చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ గోగినేని సుజాత, ప్రవాసాంధ్రులు, వ్యాపారవేత్త కనకమేడల శివశంకర్ కొనియాడారు. జేకేసీ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహానికి వారు రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఆదివారం, ఈచెక్కును సమితి అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులకు అందజేశారు. అనంతరం సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతన సముదాయంలో ఏర్పాటు చేస్తున్న డిజిటల్ లైబ్రరీకి కావల్సిన కంప్యూటర్లు, ఆన్‌లైన్ కోర్సులు కోసం ఈ నిధులు ఖర్చుపెడుతున్నట్టు వివరించారు. గతంలో దాతలు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఉపకార వేతనాలు పంపిణీ చేసినట్టు గుర్తుచేశారు. శివశంకర్ మాట్లాడుతూ న్యూజెర్సీలో ఉన్న ప్రవాసాంధ్రులను సమావేశ పరిచి సమితి సేవల గురించి వివరించి, వారి నుంచి విరాళాల్ని సేకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దాతలను పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వడ్లమూడి నాగేంద్రం, సంయుక్త కార్యదర్శి గుంటుపల్లి కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు ఘంటా పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

వడ దెబ్బకు కార్మికుడి మృతి



తిరుమలరావు మృతదేహం

క్రోసూరు, ఏప్రిల్ 21 : వడదెబ్బకు గురై భవన నిర్మాణ కార్మికుడు మరణించిన ఘటన పల్నాడుజిల్లా క్రోసూరు మండలంలోని బయ్యవరంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. రాయి తిరుమలరావు(38) టాపీ పని చేసేందుకు అమరావతి నుంచి వస్తున్నాడని, మధ్యాహ్నం పనిచేస్తూనే ఒక్కసారిగా కుప్పకూలి పోయి మరణించాడని తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామం అమరావతికి తరలించారు. దీనికి సంబంధించి ఎవ్వరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

అగ్నిప్రమాదంలో దుకాణ సముదాయం దగ్ధం

- గ్యాస్ సిలిండర్ పేలి మంటలు ● రూ.4 లక్షల ఆస్తి నష్టం



దగ్ధమవుతున్న దుకాణ సముదాయం

యడ్లపాడు, ఏప్రిల్ 21: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని చిల్లరకొట్లు సముదాయం దగ్ధమైన ఘటన మండలంలోని వంకాయలపాడు గ్రామపరిధిలో చోటుచేసుకుంది. ఫైదవోలు గ్రామానికి చెందిన కొండా బాబు 16వ నంబరు జాతీయరహదారి సర్వీసు రోడ్డు ప్రక్కన వంకాయలపాడు పరిధిలో వ్యాపారం చేస్తున్నాడు. దుకాణ సముదాయానికి ఆనుకుని వెనుకగా ఉన్న జామాయిల్ తోటకు ఆదివారం మధ్యాహ్నం నిప్పంటుకుని మంటలు క్రమంగా దుకాణ సముదాయాన్ని తాకాయి. దుకాణంలోని గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు మరింత ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. స్థానికులు అందించిన సమాచారంతో చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బంది ప్రమాద ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే దుకాణంతోపాటు అందులోని సామాన్లు, పచ్చకాయలు, సోడా మెషిన్ దగ్ధమయ్యాయి. సుమారు రూ.4లక్షలకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. అంతేగాకుండా జామాయిల్ తోట కూడా పాక్షికంగా దగ్ధమైంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.97
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00


టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నుంచి బీఫారం అందుకుంటున్న లోకేశ్


బీఫారం అందుకుంటున్న ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్


బీఫారం అందుకుంటున్న ధూళిపాళ్ల నరేంద్రకుమార్


బీఫారం అందుకుంటున్న బి.రామాంజనేయులు


బీఫారం అందుకుంటున్న గళ్లా మాధవి


బీఫారం అందుకుంటున్న తెనాలి శ్రావణ్‌కుమార్


బీఫారం అందుకుంటున్న మొహమ్మద్ నసీర్

- బీ ఫారాలు అందజేసి ఆశీర్వచనాలు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన చంద్రబాబు
- ఉండవల్లిలోని తన నివాసంలో బీఫారాల పంపిణీ
- ఇక 20 రోజులే.. అలసత్వం తగదని అధినేత దిశానిర్దేశం

విజయీభవ

గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, ఏప్రిల్ 21 (ఆంధ్ర జ్యోతి): విజయీభవ.. గెలుపు నిస్సందేహంగా మనదే. ప్రచా రాలకు 20 రోజులే గడువు. అలసత్వం తగదు. రాష్ట్ర భవి ష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలివి. ఘన మైన విజయం సాధించాలి. కూటమి నేతలు సమన్వ యంతో పనిచేయాలి. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులను కలుపుకుని వెళ్లాలి. ఓటు బదిలీ వందశాతం జరగాలి.. అని టీడీ పీ అభ్యర్థులకు అధినేత చంద్రబాబు బీఫారాలు అంద జేసి దిశానిర్దేశం చేశారు. ఉండ వల్లిలోని తన నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమం లో చంద్రబాబు గుంటూరు, నరసరావుపేట, బాపట్ల లోక్ సభ పరిధిలోని టీడీపీ- జన సేన- బీజేపీ కూటమి తరఫున పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థు లకు బీఫారాలను స్వయంగా అందజేసి ఆశీర్వచనాలు అంద జేశారు. రాష్ట్ర పునః నిర్మాణం కోసం కృషి చేయాలంటూ అభ్యర్థులందరి చేత అధినేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టాలని మార్గనిర్దేశం చేశారు. అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని దానిపై ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వ అవశ్యకతపై అవగాహన కల్పించాలని అభ్యర్థులకు సూచిం చారు. ఎన్నికల్లో గెలుపు దిశగా తీసుకోవాల్సిన ప్రణాళికలపై అభ్యర్థు లందరికీ సూచనలు చేశారు. అనంతరం ఆయా అభ్యర్థులు తమకు పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు.

- గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి అసెంబ్లీ స్థానంలో పోటీచేస్తున్న టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లకు చంద్రబాబు బీఫారాలు అంద జేశారు. ధూళిపాళ్ల నరేంద్ర (పొన్నూరు), పిడుగురాళ్ల (గళ్లా) మాధవి (గుంటూరు పశ్చిమ), బూర్ల రామాంజ నేయులు (ప్రత్తిపాడు), తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ), మహమ్మద్ నసీర్ (గుంటూరు తూర్పు) లకు చంద్రబాబు బీ- ఫారాలు అందజేశారు. పొన్నూరు నుంచి ఏడో సారీ పోటీ చేసే అవకాశం కల్పించారని చంద్రబాబుకు న రేంద్రకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన ఇంద్రకీలాద్రిపై వేంచేసివున్న కనకదుర్గమ్మ అ మ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.
- బాపట్ల లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌తో పాటు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అనగాని సత్యప్రసాద్ (రేపల్లె), గొట్టిపాటి రవికుమార్(అద్దంకి), ఏలూరి సాంబశివరావు(పర్చూరు), వేగేశన నరేంద్రవర్మ (బాపట్ల), ఎంఎం.కొండయ్య(చీరాల), నక్కా ఆనంద్ బాబు (వేమూరు) బీఫారాలు అందు కున్న వారిలో ఉన్నారు. అనం తరం వేగేశన న రేంద్రవర్మ పిట్టలవానిపాలెం అల్లూరులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బీఫా రం ఉంచి పూజలు చేయించి వేదపండితు ల ఆశీర్వచనాలు అందుకున్నారు.
- నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే యరపతినేని శ్రీనివాసరావు (గురజాల), జూలకంటి బ్రహ్మారెడ్డి (మాచర్ల), జీవీ ఆంజనేయులు (వినుకొం డ), కన్నా లక్ష్మీనా రాయణ (సత్తెనపల్లి), భాష్యం ప్రవీణ్(పెదకూరపాడు) చంద్రబాబు నుంచి బీఫా రాలను స్వీకరించారు. అధినేత నుంచి బీఫా రం అందుకున్న అనంతరం భాష్యం ప్రవీణ్ తుళ్లూరు మండలం పెదప రిమిలోని తండ్రి బాష్యం వెంక టరావు వద్దకు వెళ్లి దానిని చూ పించి ఆయ న ఆశీస్సు లు తీసుకు న్నారు.


తెనాలి శ్రావణ్‌కుమార్ కార్యాలయం వద్ద తాటాకు పందిరి

చలువ పందిరి.. సేదతీర!

చలువ పందిళ్లు చూసి చాలా కాలమయింది. దాదాపుగా ఈ తరంవారు వాటిని చూసింది గానీ, వాటి గురించి విన్నదిగానీ చాలా తక్కువనే చెప్పాలి. ఎన్నికల పుణ్యమా అంటూ అలాంటి చలువ(తాటాకు) పందిళ్లు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. ఆయా పార్టీల అభ్యర్థుల కార్యాలయాల ముందు పార్టీ కార్యకర్తలకు చల్లని నీడనిస్తూ, సేద తీరుస్తున్నాయి.

- ఎన్నికల వేళ పార్టీ కార్యాలయాల్లో వెలసిన తాటాకు పందిళ్లు
- చవితి పందిళ్లు, నవమి పందిళ్లను మించిన స్థాయిలో ఏర్పాట్లు
- ఎన్నికల వేళ ఆయా పార్టీల అభ్యర్థుల హడావుడి
- ప్రతి రోజూ వందలాది మంది కార్యకర్తలతో ఆహ్లాదకర వాతావరణం
- అధికార పార్టీ కార్యాలయాల్లో జోరుగా పప్పుబెల్లాలు, పానకాలు!


పెమ్మసాని కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలువ పందిరి


గల్లా మాధవి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

గుంటూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఒక నాడు వేసవి వచ్చిందంటే ప్రతి ఇంటి ముందు చలువ పందిళ్లు వెలసేవి. వేసవి ఎండల తాపం నుంచి జనసామాన్యాన్ని రక్షించేవి. మారిన కాలంతోపాటు నగరాలు, పట్టణాలు, చివరికి గ్రామాలు కూడా కాంక్రీట్ జంగిల్స్‌గా మారిపోయాయి. దీంతో అవి దాదాపుగా కనుమరుగైపోయాయనే చెప్పాలి. తెలుగునాట ఆ సంప్రదాయం పోకుండా వినాయక చవితి, శ్రీరామ నవమికి పందిళ్లు వేస్తూ వుండేవారు. తాటాకులు తెచ్చి వాటితో పందిరి వేస్తే వచ్చే చల్లదనమే వేరు. కానీ ఇప్పుడు అవి కూడా తగ్గుముఖం పట్టాయి. ఎన్నికల పుణ్యమా అంటూ అవి మళ్లీ కళ్ల ముందుకు వచ్చాయి.

200 గజాలను మించిన పందిళ్లు

గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని పార్లమెంటు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయం, పశ్చిమ టీడీపీ అభ్యర్థి గళ్లా మాధవి కార్యాలయం, తాడికొండ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ కార్యాలయాలతో పాటు గుంటూరు తూర్పు వైసీపీ అభ్యర్థి నూర్ ఫాతిమా కార్యాలయం ముందు కూడా భారీఎత్తున చలువ పందిళ్లు వెలిశాయి. పార్టీ కార్యాలయాల ముందు వున్న ఖాళీ ప్రదేశాల్లో దాదాపు 200 నుంచి 300 చదరపు గజాల్లో భారీ పందిళ్లు వేశారు. మండే ఎండల కారణంగా పార్టీ కార్యకర్తలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా పందిళ్లలో భారీ కూలర్లు ఏర్పాటు చేసి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు చల్లబరుస్తున్నారు. వందలమంది కార్యకర్తలున్నా వారికి ఇబ్బంది రాకుండా మంచినీళ్లు, మజ్జిగ ఎప్పటికప్పుడు అందిస్తూ పార్టీ ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. అయితే అధికార పార్టీవారు ఒకింత ముందుకు అడుగేసి మంచినీళ్లు, మజ్జిగతోపాటు సాయంత్రం అయితే మద్యం ఏర్పాటు చేసి కార్యకర్తలు పక్క చూపు చూడకుండా జాగ్రత్త పడుతున్నారన్న ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనప్పటికీ చలువ పందిళ్ల పుణ్యమా అంటూ తెలుగు సంప్రదాయం తిరిగి ఉనికిలోకి వచ్చినట్లయింది. గీత కార్మికులు, తాటాకు అల్లిక వృత్తిదారులకు పదిమందికి పని దొరికినట్లయింది.

నేడు పెమ్మసాని నామినేషన్

- కూటమి అభ్యర్థులు మాధవి, నసీర్ కూడా..
- టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో ప్రదర్శన


పెమ్మసాని చంద్రశేఖర్ | గల్లా మాధవి | మొహమ్మద్ నసీర్

గుంటూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం - జనసేన- బీజేపీ కూటమి తరఫున గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆయనతో పాటు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి గళ్లా మాధవి, తూర్పు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న మొహమ్మద్ నసీర్‌లు కూడా నామినేషన్లు వేయనున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు అభ్యర్థుల తరఫున నగరంలో భారీ ప్రదర్శనకు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఒక్క కార్యకర్త నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొనేలా ఆయా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్యులు, సాధారణ ప్రజలకు ఆహ్వానాలు పంపారు. పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం ఉదయం 8 గంటలకు గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి మూడు పార్టీల కార్యకర్తలు, నేతలతో కలిసి ప్రదర్శన నిర్వహించనున్నారు. భారీ ప్రదర్శనగా కలెక్టరేట్‌కు వెళ్లి అక్కడ నామినేషన్ వేస్తారని నేతలు తెలిపారు. గళ్లా మాధవి బృందావన్ గార్డెన్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం పూజలు చేసి నగర పాలక సంస్థ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పొన్నూరు రోడ్డులోని చార్మినార్ హోటల్ ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయం నుంచి మాయాబజార్ సెంటర్, జిన్నా టవర్ మీదుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి నసీర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

వలస నేతలకు వసతి

- ఇతర జిల్లాల నేతలను ఆదరించిన ఉమ్మడి గుంటూరు
- ఎక్కువగా ఎంపీల స్థానాల్లోనే

గుంటూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు చెందిన వలస రాజకీయ నేతలు చట్ట సభలకు ఎన్నికయ్యారు. ఇక్కడి నేతలు వేరే ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజల ఆదరాభిమానాలు పొంది గెలుపొందడం కష్టం కాగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పోటీ చేస్తున్న వారు ఇక్కడ గెలుపొందుతున్నారు. ప్రధానంగా వారి సొంత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు రిజర్వేషన్‌లో కోల్పోవడంతో పార్టీ పరంగా ఆ ప్రాంతంలో టిక్కెట్లు రాకపోవడం తదితర కారణాలతో గుంటూరు జిల్లా నుంచి ఎంపీలు ఎక్కువమంది లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించారు. వారిలో నెల్లూరు జిల్లా నేతలు ఎక్కువగా ఉన్నారు.

తెనాలి నుంచి కేంద్ర మాజీమంత్రి శివ శంకర్

తెనాలి లోక్‌సభ నియోజకవర్గం ఉన్నప్పుడు హైదరాబాద్‌కు చెందిన కేంద్ర మాజీమంత్రి పి.శివశంకర్ 1998లో తెనాలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. తెనాలిలో ఎక్కువగా కాపులను అభ్యర్థులుగా బరిలోకి దించడం అప్పట్లో ఆనవాయితీగా ఉండేది. సింగం బసవపున్నయ్య తెనాలిలో 1984, 1989, 1991, 1996 వరకు వరుసగా నాలుగు సార్లు ఎంపీగా పోటీ చేశారు. 1989లో మాత్రమే గెలుపొందారు. 1998లో స్థానిక నేతలు సింగం బసవపున్న య్యని వ్యతిరేకించడంతో కాంగ్రెస్ హైకమాండ్ హైదరాబాద్‌కు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది శివశంకర్‌ను తెరపైకి తెచ్చింది. ఆయన 1998లో గెలుపొందగా 1999లో ఓడిపోయారు.

బాపట్ల, నరసరావుపేటలో గెలిచిన నేదురుమల్లి

మాజీ ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లాకు చెందిన నేదురుమల్లి జనార్ధనరెడ్డి బాపట్ల, నరసరావుపేట నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అప్పట్లో నెల్లూరు లోక్‌సభ స్థానం ఎస్సీలకు రిజర్వు చేశారు. దీంతో జనార్ధనరెడ్డి గుంటూరు జిల్లాను ఎంపిక చేసుకున్నారు. జనార్ధనరెడ్డి 1998లో బాపట్ల నుంచి, 1999లో నరసరావుపేట నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

నెల్లూరు టూ గుంటూరు మేకపాటి, పనబాక

నెల్లూరు జిల్లాకే చెందిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి 2004లో నరసరావుపేట నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజమోహన్‌రెడ్డి 1989లో ఒంగోలు నుంచి గెలుపొందారు. 1991లో ఆయనకు ఒంగోలు కాంగ్రెస్ టిక్కెట్ లభించలేదు. మేకపాటి 1996, 1998లో ఒంగోలు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మాగుంట పార్వతమ్మ, శ్రీనివాసులురెడ్డిపై ఓడిపోయారు. 1999లో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు దివంగత వైఎస్ 2004లో నరసరావుపేట టిక్కెట్ ఇప్పించారు. ఆ సెంటిమెంట్ పని చేస్తుందన్న నమ్మకంతో వైసీపీ ఈ దఫా నెల్లూరు నుంచి అనిల్‌కుమార్ యాదవ్‌ని తీసుకొచ్చి నరసరావుపేట ఎంపీ స్థానానికి బరిలో దింపింది.

- నెల్లూరు జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి 2009లో బాపట్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజనలో నెల్లూరు లోక్‌సభ జనరల్ కేటగిరికి కేటాయించారు. పునర్విభజనలో బాపట్ల ఎస్సీలకు కేటాయిం చారు. దీంతో పనబాక లక్ష్మి 2009లో కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశంతో బాపట్లలో పోటీ చేయాల్సి వచ్చింది. విభజన తరువాత పనబాక 2014లో బాపట్లలో పోటీ చేసి ఓడిపోయారు.

గల్లా జయదేవ్‌ని రెండుసార్లు అక్కున చేర్చుకొన్న గుంటూరు

చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా జయదేవ్ గుంటూరు ఎంపీగా 2014, 2019 ఎన్నికల్లో ఎం పీగా గెలుపొందారు. వరుసగా మూడో సారి టీ డీపీ తరఫున పోటీ చేసి, హ్యాట్రిక్ కొట్టే అవకా శం ఉన్నప్పటికీ ఆయన కొంతకాలం రాజకీ యాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకొని గుంటూరు ఎంపీ సీటుని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు త్యాగం చేశారు. జయదేవ్ తన సొంత జిల్లాలోని చిత్తూరు, తిరుపతి లోక్‌సభస్థానాలు ఎస్సీలకు రిజర్వు అయిన కారణంగా గుంటూరుకు వచ్చారు.

కావలి నుంచి వచ్చి బాపట్లలో గెలుపొందిన శ్రీరాం మాల్యాద్రి

నెల్లూరు జిల్లా కావలి ప్రాం తానికి చెందిన రిటైర్డు ఐఆర్ ఎస్ అధికారి శ్రీరాం మాల్యాద్రి ని బాపట్ల ప్రజానీకం 2014లో ఆదరించింది. తటస్థుడిగా తెలు గుదేశం పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు శ్రీరాం మా ల్యాద్రిని 2009 నుంచి 2019 వరకు మూడు సార్లు పోటీ చేసే అవకాశం కల్పించారు. ఆయన 2014లో గెలుపొంది, 2009, 2019లో ఓటమి పాలయ్యారు.


పి.శివశంకర్ | నేదురుమల్లి జనార్ధనరెడ్డి | మేకపాటి రాజమోహన్‌రెడ్డి | పనబాక లక్ష్మి | గల్లా జయదేవ్ | శ్రీరాం మాల్యాద్రి


మీ కష్టాలు వింటే..
నాకూ బాధగానే వుంది

- మరో రెండు నెలల్లో మీ కష్టాలన్నీ తొలగిపోతాయి
- నారా బ్రాహ్మణి
- మహిళా కూలీల కష్టాలు విని స్పందించిన లోకేశ్ సతీమణి

మంగళగిరి, ఏప్రిల్ 21: మీ కష్టాలు వింటుంటే నాకూ చాలా బాధ కలుగు తుంది.. రెండు నెలలు ఆగితే మీ కష్టాలు తొలగిపోతాయి. రాజధానికి భూములిచ్చి న రైతులను చంద్రబాబు ప్రభుత్వం ఆ దుకుంటుంది... అని లోకేశ్ సతీమణి నా రా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా రాజధాని గ్రామమైన బే తపూడిలో ఆదివారం ఉదయం ఆమె ప ర్యటించారు. ఈ సందర్భంగా మల్లెతోటలలో పనిచేస్తున్న మహి ళా కూలీలను ఆమె పలకరించి వారి సాధకబాధకాలను గురిం చి విచారించారు. రోజంతా కష్టపడినా బతుకుబండిని లాగడం చాలా కష్టంగా మారిందని పలువురు కూలీలు బ్రాహ్మణి వద్ద వాపోయారు. అన్నీ ధరలు పెరిగిపోయాయి. కూలీ రేట్లు మా త్రం అలాగే వున్నాయి.. చాలీచాలని సంపాదనతో... పెరిగిన ధ రాభారంతో అప్పుల పాలవుతున్నామని మహిళా కూలీలు ఆం దోళన చెందారు. అన్నీ తగ్గిస్తానంటూ మాయమాటలు చెప్పి ఓట్లేయించుకుని అధికారంలోకి వచ్చిన జగన్.. వున్న పన్నుల ను పెంచడంతోపాటు చెత్తపన్ను వంటి కొత్తరకాల పన్నులు వేసి తమ నడ్డి విరిచేశాడని వాపోయారు. బేతపూడికి చెందిన దుర్గ అనే మహిళ మాట్లాడుతూ నిత్యావసరవస్తువుల ధరలు బాగా పెరిగాయ్.. గతంలో కిలో రూ.70 ఉన్న కందిపప్పు ఇ ప్పుడు రూ.170 అయింది. కరెంటు బిల్లులు పెంచి పెన్షన్ కట్ చేసేస్తున్నారు. మాకోడలు బీఈడీ చేసి ఉద్యోగం లేక ఇంట్లో కూర్చొంటుందని తన బాధను వెళ్లగక్కింది. కనకదుర్గ అనే మరో మహిళ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో వ్యవసా య కూలీలకు గతంలో ఇచ్చిన పెన్షన్‌లను రెండేళ్లుగా సక్ర మంగా ఇవ్వడం లేదన్నారు. అమరావతి పను లను నిలిపివేయడంతో తమ బిడ్డలు ఉపాధి లేక చిన్నాచితకా పనులకు వెడుతూ నానా ఇ బ్బందులు పడుతున్నారని తెలిపింది. కురగ ల్లుకు చెందిన వీరరాఘవమ్మ అనే మహిళ మాట్లాడుతూ రాజధాని కూలీలకు గతంలో ఇచ్చిన రూ.2500 పెన్షన్‌ను రెట్టింపు చేశా మని చెబుతున్నారు. కానీ ఆ డబ్బులను ఎవ రికిస్తున్నారో తనకైతే అర్థం కావడం లేదని వాపోయింది. నవులూరుకు చెందిన కోవూ రు పద్మ మాట్లాడుతూ రేషన్ బండ్ల ద్వారా బియ్యం పంపిణీ సరిగ్గా చేయడం లేదని ఫి ర్యాదు చేసింది. మంగళగిరిలో రేషన్ మాఫి యా నడుస్తుందన్నారు. ఇవే బండ్ల ద్వారా కొన్నిసార్లు ప్లాస్టిక్‌తో కూడిన కల్తీ బియ్యం వస్తున్న సందర్భాలు కూడా చాలానే వు న్నాయని ఫిర్యాదుచేశారు. గత నాలుగైదే ళ్లుగా ఎటువంటి పనుల్లేక ఇబ్బందులు ప డుతున్న తమకు తినడానికి సరియైన బి య్యం కూడ ఇవ్వకుంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా ఎన్నో నిత్యావసర సరుకులను పం పిణీ చేసేవారు.. ఇప్పుడవన్నీ బంద్ చేసే శారని పద్మ తన ఆవేదనను వెళ్లగక్కింది. రాజధానికి తాము ఆరెకరాల భూమిని ఇచ్చి నేడు పూలు అమ్ముకు ని బతుకుతున్నామని జూటా వెంకటేశ్వరమ్మ అనే మహిళా రైతు తన ఆగ్రహాన్ని వెళ్లగక్కింది. గత మూడేళ్లుగా కౌలు డబ్బులు చెల్లిం చకుండా తమను అనేకరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ మె వాపోయింది. ఇక్కడ రాజధాని కడతారు. మా పిల్లలకు జాబు లొస్తాయన్న ఆశతో రాజధానికి భూములిచ్చామని వెంకటేశ్వరమ్మ బాధను వ్యక్తంచేసింది. తమకు కనీసం రేషన్‌కార్డులు కూడా లేవని తమను ఎలాగైనా ఆదుకోవాలని ఆమె వేడుకుంది.

అనంతరం బ్రాహ్మణి మాట్లాడుతూ మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలు ఖాళీ సమయంలో తాము ఏర్పాటుచేసిన స్త్రీ శక్తి కేంద్రాలకు వచ్చి శిక్షణ తీసుకుని అదనపు ఆదాయాన్ని పొందవ చ్చునన్నారు. ప్రతిపక్షంలో వున్నప్పటికీ తన భర్త లోకేశ్ గత అయి దేళ్లుగా మంగళగిరిలో సొంత నిధులతో 29 రకాల సంక్షేమ అభివృ ద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. మహిళల స్వ యం ఉపాధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. మీ ప్రే మాభిమానాలు చూస్తుంటే చాలా ఆనందం కలుగుతుందన్నారు. జ రగనున్న ఎన్నికల్లో లోకేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే.. అందరి కష్టాలు దూరమైపోతాయని బ్రాహ్మణి అన్నారు.


బేతపూడి మల్లెతోటలో మహిళా కూలీల సాధక బాధకాల గురించి వాకబు చేస్తున్న బ్రాహ్మణి





చంద్రబాబు నుంచి బీఫారాలు అందుకున్న గుంటూరు జిల్లా నేతలు ధూళిపాళ్ల నరేంద్ర, నారా లోకేశ్, తెనాలి శ్రావణ్‌కుమార్, నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

విజయీభవ


- బీ ఫారాలు అందజేసి ఆశీర్వచనాలు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన చంద్రబాబు
- ఉండవల్లిలోని తన నివాసంలో బీఫారాల పంపిణీ
- ఇక 20 రోజులే.. అలసత్వం తగదని అధినేత దిశానిర్దేశం

8లో..

ఎన్నికల వేళా.. ఇసుక దోపిడీ



- ఎన్నికల కోడ్ కొరడా ఝళిపిస్తున్నా దడవని ఇసుక దొంగలు
- అన్నవరంలో ఎమ్మెల్యే బంధువుపైనే ఆరోపణలన్నీ
- ఏ అనుమతీ లేకపోయినా పగలు, రాత్రి ఇసుక దోపిడీ
- అన్నవరంలో దాడులు ఓకే... మరి పెదకొండూరులో?
- ఇక్కడ జీసీకేసీ ఉద్యోగినని చెప్పి అనధికార వ్యాపారం
- రోజుకు ఒక్కో రీచ్‌లో రూ.20 నుంచి రూ.30 లక్షల వ్యాపారం
- ఇదంతా ఎవరి జేబుల్లోకి?
- మైనింగ్ శాఖ వదిలేసింది... ఎట్టకేలకు పోలీసుల దాడులు



నదిలో ఇసుక తీయటంతో భారీగా ఏర్పడిన గుంతలు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఇసుక దందా ఆగడం లేదు. లక్షలాది రూపాయల విలువ చేసే ఇసుకను పెద్దయెత్తున యంత్రాలతో తవ్వి, గుట్టలు పోయడం, లారీలకు లోడు చేస్తున్నా.. రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుం డా తరలిస్తున్నా పట్టించుకోవడం లేదు. వందలాది లారీలతో ఇసుకను పరిమితికి మించి తరలిస్తున్నారంటూ పెద్ద ఎత్తున విమ ర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో అధికారులు రీచ్‌ల వద్దకు వెళ్లి పరిశీలించి హెచ్చరికలు చేసినప్పటికీ ఫలితం లేకపో యింది. గతంలోనే అన్నీ మూసెయ్యా లని జాతీయ హరి త ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేస్తే, ఈ రీచ్‌లలో ఎట్లా తవ్వకాలు జరిగిపోతాయో? పైగా పగలు మాత్రమే కాకుండా రాత్రి కూడా తవ్వకు పో తుంటే అధికా రులు ఏం చేస్తున్నారనేది ప్రశ్న. ఆ అక్రమాలను నియంత్రించాల్సిన ఎస్ఈబీకి అంతా తెలిసినా, తెలియ నట్టు అటువైపు కూడా చూడ డం లేదు. ఎవరైనా లారీల యజమా నులు కేసులు రాస్తారేమో, బిల్లులు లేకుండా ఎట్లాగని ప్రశ్నిస్తే మాత్రం... ఏ అధికారీ మన రీచ్‌వైపు కన్నెత్తి కూడా చూడరని, గుమస్తా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మామూళ్లు వెళ్లిపోతాయని చెబుతు న్నారంటే వీరికి అధికార, రాజకీయ అండదండలు ఏమేర ఉన్నాయనేది అర్థమవుతుంది.

కొల్లిపర మండలం అన్నవరపు లంకలో ఇసుక తవ్వకాలు

కొల్లిపర, దుగ్గిరాల, ఏప్రిల్ 21: ఎన్నికల కోడ్ వచ్చినా అధికార దందాకు మాత్రం ఏ ఆటంకం లేదు. దీనికి తోడు మామూళ్ల మత్తు... ఈ రెండూ కలిసి అధికారుల కళ్లు కప్పేస్తున్నాయి. ఒక్కో రీచ్‌లో రోజుకు 150 నుంచి 200కుపైగా లారీల ఇసుక తరలించేస్తూ రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఒక్క రోజులో వెన కేసేస్తున్నారంటే ఇంతకంటే మంచి వ్యాపారం ఏముంటుంది? అందుకే అధికార పార్టీ నేతల బంధువులు తమ అధికారాన్ని అండగా పెట్టు కుని కింది నుంచి, పై అధికారి వరకు మామూ ళ్లు ఇచ్చేస్తున్నామంటూ, ఇసుక దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండా తెగబడుతున్నారు. కృష్ణానది కి మరోపక్కనున్న కృష్ణా జిల్లాలో ఒక్క రీచ్ కూడా లేకుండా అన్నీ మూసేశారు. కానీ గుం టూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మాత్రం అనధికార రీచ్‌లు యథేచ్ఛగా నడిచిపోతూనే ఉన్నాయి. వేటికీ అనుమతి లేదని, గతంలోనే అన్నీ మూసెయ్యాలని జాతీయ హరిత ట్రిబ్యు నల్ ఆదేశాలు జారీ చేస్తే, ఈ రీచ్‌లలో ఎట్లా తవ్వకాలు జరిగిపోతాయో? పైగా పగలు మా త్రమే కాకుండా రాత్రికూడా తవ్వకు పోతుంటే అధికారులు ఏం చేస్తున్నారనేది ప్రశ్న. ఆ అక్ర మాలను నియంత్రించాల్సిన ఎస్ఈబీకి అంతా తెలిసినా, తెలియనట్లు అటువైపు కూడా చూడ డం లేదు. తాజాగా గుంటూరు ఏఎస్పీ నచికేత్ షెలికే నేరుగా అన్నవరం రీచ్‌పై దాడిచేసి 33 లారీలు, రెండు పొక్లెయిన్‌లను పట్టుకుని కేసు లు నమోదు చేశారు. ఈ రీచ్ గత కొన్ని సంవ త్సరాలుగా ఓ అధికార పార్టీ నేత బంధువు చేతిలో నడుస్తూనే ఉంది. అయితే ఆయన గుం టూరు నుంచి బయలుదేరిన సమాచారం తెలిసి పోలీసు, ఎస్ఈబీ శాఖల్లోని కొందరు కిందిస్థాయి సిబ్బంది సమాచారం చేరవేసేం దుకు శతవిధాలా ప్రయత్నించారు. ఆయన వారికి అందుబాటులో లేకపోవటం వల్లే అన్ని లారీలు దొరికి పోయాయని, లేకుంటే ఏఎస్పీ వెళ్లినా గతంలో దాడులు జరిపినప్పుడు ఎదుర నట్లే ఒక్క లారీకూడా దొరక్కుండా తిరిగి రావ లసి వచ్చేదనేది సమాచారం. ఇది అన్నవరం రీచ్‌లో నడుస్తున్న దందా పరిస్థితి అయితే, దుగ్గిరాల మండలం పెదకొండూరు దగ్గర మరో అనధికార దందా యథేచ్ఛగా సాగుతోంది. ఇక్కడ పగలు బుసక లారీలు, రాత్రి ఇసు క తరలిపోతోంది. ఎన్నికల కోడ్ రాక ముందు ఈ తరహాలో నడిస్తే, కోడ్ వచ్చాక పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను తరలించేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాల అనుమతిని ప్రభుత్వం నుంచి తీసుకున్న జీ.సి.కె.సి సంస్థలో ఉద్యోగినని చెప్పి ఒక వ్యక్తి ఈ దందాను నడుపుతుంటే, ఇతనికి గతంలో ఇసుక అనుమతులు పొందిన జె.పి సంస్థలో పనిచేసిన మరో ఇద్దరు ఇతనికి తోడై అక్రమ దందా నడిపేస్తున్నారనేది సమాచారం. ఇక్కడ స్థానికులు గతంలో లారీలను ప ట్టించినా తవ్వకాలు మాత్రం ఆగటంలేదు.

ఎన్నికల కోడ్ ఉన్నా అధికారంతో బరితెగించి..

కృష్ణాతీరంలో ఎక్కడ రీచ్ ఉన్నా ఒక్కో రీచ్ ఒక అధికార పార్టీ నేత కనుసన్నలలోనే నడి చింది. అయితే అవన్నీ మైనింగ్ శాఖ అనుమ తులిచ్చిన రీచ్‌లే. అయితే అన్నవరపులంక రీచ్ మాత్రం ఏ అనుమతులూ లేకుండా ఇప్పటి వరకు సాగిపోతూ వచ్చింది. అయితే తాజాగా ఓ ఏఎస్పీ స్థాయి అధికారి దాడి చేస్తేకానీ లారీ లను పట్టుకోలేని పరిస్థితి. అయితే ఈ దందా స్థానికంగా ఉన్న అధికారులందరికీ తెలిసిందే. నిన్నటి వరకు అధికారిక సిఫార్సులు ఒకటి యతే, ప్రస్తుతం అన్ని శాఖలకు మామూళ్లు అందించటమే కారణంగా చెబుతున్నారు. ఏది ఏమైనా 33 లారీలు, రెండు పొక్లెయిన్‌లు ఒకే సారి రీచ్‌లో దొరకటం ఈ మధ్యకాలంలో ఇదే పెద్ద దాడిగా చెబుతున్నారు. స్వాధీనం చేసు కున్న లారీలనన్నిటినీ కొల్లిపర తీసుకొచ్చి వేర్వే రు ప్రాంతాల్లో ఉంచారు. వీటిలో రెండు లారీలు ఇసుక లోడ్‌తో ఉంటే, మిగిలిన 31 లారీలు ఖాళీగా నదిలో బారులుతీరి ఉన్నవే. మరో రెం డు ఎక్స్‌కవేటర్‌లను పట్టుకున్నట్లు శుక్రవారమే కేసు నమోదుచేసి కోర్టుకు పెట్టామనేది పోలీ సుల మాట. అయితే ఈ రీచ్‌లో తవ్వకాలు నాలుగేళ్లుగా సాగుతుంటే, మధ్యలో బుసక వంటికోసం తాత్కాలిక అనుమతులు తీసుకో వటం, వాటిని అడ్డుపెట్టుకుని ఇసుక తవ్వకాలు జరిపటం పరిపాటిగా మారిందని చెబుతు న్నారు. ఇప్పుడు కూడా 33 లారీలను పట్టుకు న్నారు కానీ, ఈ రీచ్‌లో ఇసుక తవ్వకాల వెన కున్న పెద్దలుకానీ, నిర్వాహకులు ఎవరనేదా నిపై మాత్రం పోలీసులు పెదవి విప్పటమే లేదు. వాస్తవానికి లారీల యజమానులు తమ లారీలను రీచ్‌కు అనుమతి ఉందని చెప్పినచో టకే పంపుతారు. అయితే ఏ రీచ్‌లో అనుమతు లున్నాయనేది మైనింగ్ శాఖ ఎప్పటికప్పుడు గోప్యంగా ఉంచుతుండటంతో, నిజమైన అనుమ తులు ఎక్కడ ఉన్నాయో! వేటికి లేవో తెలియక లారీల యజమానులు ఇసుక కోసం రీచ్‌లకు పంపుతూనే ఉన్నారు. అయితే అక్కడ రీచ్ ఎవరు నడుపుతున్నారో? తవ్వకాలకు కారణమ యిన అక్రమార్కులు ఎవరనేది లారీల వారిని కానీ, స్థానికులను కానీ అడిగితే చెప్పేమాటే. కానీ ఆ దిశగా మాత్రం పోలీసులు ఒక్క అడు గు కూడా ముందుకు వేయకపోవటం విమర్శల కు తావిస్తోంది. గతంలోకూడా ఈపూరు-కొలా రు మధ్య ఇసుక లారీలను పోలీసులు పట్టు కుంటే, ఏ రీచ్‌లో తీసుకొచ్చింది? ఎంత చెల్లిం చిందీ అన్ని వివరాలు చెప్పి, వారిపై చర్యలు తీ సుకోకుండా మాపై దాడులేంటంటూ లారీలను ఆపేసి నిరసన తెలిపిన పరిస్థితి ఉంది. వా స్తవానికి అన్నవరపు లంక రీచ్‌లోనూ ఇదే పరి స్థితి ఉంది. లారీలను పట్టుకున్నారు సరే... ఆ రీచ్‌లో అసలు ఎంత ఇసుక తవ్వేశారు? ఎంత పరిమాణంలో తరలిపోతే, ప్రభుత్వ ఆదాయా నికి ఎంత నష్టం వచ్చిందనే దానిపై మైనింగ్ శాఖ వెంటనే రంగంలోకి దిగి రీచ్‌లో తనిఖీలు చెయ్యాల్సిఉంటే, నేటికీ ఆ శాఖ అధికారులు అది మా పనికాదన్నట్లు అడుగు కూడా రీచ్‌లో పెట్టలేదు. అంటే దీనివెనుక మామూళ్ల వ్యవ హారం పనిచేస్తుందా! లేక అధికారం అజమా యిషీ చేస్తుందా అనేది అర్థంకాని విషయం.



కొల్లిపర మండలం అన్నవరపు లంక ఇసుక రీచ్‌లో పట్టుకున్న 33 లారీలు

ఐదేళ్ల నుంచి ఆగని దోపిడి

తుళ్ళూరు: నిషేధిత రీచ్ అయినా ఐదేళ్ల నుంచి ఇసుక దందా నడుస్తోంది. ఎన్నికల కోడ్ వచ్చినా అధికార పార్టీ వారికి అధికారులు దాసోహం అంటు న్నారు. ఉద్దండ్రాయునిపాలెం ఇసుక రీచ్‌లో ఇప్పటికీ ఇసుక దోపిడి జరుగుతోంది. నిషేధిత రీచ్ అయినా దందా ఆగటం లేదు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు నిద్రపోతున్నట్లు నటి స్తున్నారు. కళ్ళ ఎదుట ఇసుక నిల్వలు భా రీగా కనబడుతున్నా చర్యలు తీసుకోవటం లేదు. కృష్ణానదిలో నుంచి ఇసుకను తోడి రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో అక్రమా ర్కులు నిల్వ ఉంచుతున్నారు. దానిని రాత్రి ళ్ల లారీలకు లోడు చేసి అమ్మేసుకుంటు న్నారు. ఎన్నికల కోడ్ రాక ముందు రేయిం బవళ్లు ఉద్దండ్రాయునిపాలెం నుంచి ఇసుక లారీలు తుళ్లూరు పోలీస్ స్టేషన్ మీదుగా వెళుతున్నా చర్యలు శూన్యం. పెద్ద ఎత్తున్న ఇసుక దందా వైసీపీ ప్రజా ప్రతినిధి ఒకరు చేశారు. ఆ ఒకరు ఎవరు అనేది అందరికి తెలిసిందే. అక్రమ కేసులు పెడతారేమోనని ఆఖరికి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూడా మిన్నకుండిపోయారు. ఈ ఐదేళ్లల్లో ఇసుక దందా మీద వందల కోట్లు సంపాదిం చారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా చర్య లు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.



రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో నిల్వ చేసిన అక్రమ ఇసుక



పెదకొండూరు వద్ద కరకట్టపై నిలిపివున్న లారీలు

పెదకొండూరు రీచ్‌లో ఇంటి దొంగల దోపిడీ

దుగ్గిరాల మండలం పెదకొండూరు రీచ్‌లో ఇంటి దొంగలు దోచుకుపోతున్నారు. రోజుకు 200కుపైగా లారీల ఇసుక తరలించుకుపోతున్నారు. దీనికి దగ్గర్లోని అన్నవరం రీచ్‌లో ఏఎస్పీ స్థాయి అధికారి దాడులుచేసి లారీలను పట్టుకున్నా, ఇక్కడ మాత్రం ఒక్క గంట కూడా ఇసుక తరలింపులు, తవ్వకాలు ఆపలేదు. పగ లు, రాత్రి అడ్డులేకుండా ఇసుక తవ్వకు పోతున్నారు. జె.పి సంస్థకు ఇసుక తవ్వకాల కాంట్రాక్ట్ ముగిశాక జీ.సి.కె.సి సంస్థకు ప్రభుత్వం ఇసుక తవ్వకాలు అప్పగిం చింది. అయితే తాజాగా గ్రీన్‌ట్రిబ్యునల్ ఆదేశాలతో రీచ్ లకు అనుమతులు లేని పరిస్థితి. పెదకొండూరు రీచ్‌లో మాత్రం జీ.సి.కె.సి సంస్థలో ఉద్యోగినని చెప్పి పేరు మార్చుకుని మరీ దందా నడుపుతున్నాడని చెబుతు న్నారు. ప్రముఖ సినీ హీరోయిన్ ప్రణీత పేరుతో ఉండే అతను తన పేరు వెనుక రెడ్డి చేర్చుకుని తాను సంస్థ లో ఉద్యోగిననిచెప్పి చెలామణి చేస్తున్నాడని చెబుతు న్నారు. ఇతనికి తోడు గతంలో జె.పి సంస్థలో ఉద్యోగు లుగా ఉంటూ దందా నడిపిన అనుభవం ఉన్న మరో ఇద్దరు కూడా చేరి పెదకొండూరులో దందాను నడుపు తున్నట్లు చెబుతున్నారు. కృష్ణా జిల్లాలో తవ్వకాలు నిలి పేయటం, ఇసుకకు డిమాండ్ పెరగటంతో 18 టన్నులు పొయ్యాల్సిన లారీలో 35 నుంచి 45 టన్నుల వరకు ఇసుక పోసి లారీకి రూ.6వేల నుంచి 8వేల వరకు తీసు కునేవారు. ప్రస్తుతం ఒక్క లారీ దర రీచ్‌లోనే రూ.14వేల నుంచి రూ.20వేల వరకు ఉందంటే వీరి దందా విలువ ఎంతనేది అర్థమవుతుంది. రోజుకు 200 లారీల ఇసుక తరలించటమంటే చాలా తేలికగా చెబు తున్నారు. ఒక్క రోజుకు వీటి విలువే రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉందనుకుంటే, ఈ మొత్తం ఎక్కడికి పోతుందనేది ప్రశ్నే. ఎవరైనా లారీల యజమా నులు కేసులు రాస్తారేమో, బిల్లులు లేకుండా ఎట్లాగని ప్రశ్నిస్తే మాత్రం... ఏ అధికారీ మన రీచ్‌వైపు కన్నెత్తి కూడా చూడరని, గుమస్తా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మామూళ్లు వెళ్లిపోతాయని, మీరు బయపడాల్సిన పనిలేదని బహిరంగంగానే చెబుతున్నా రంటే వీరికి అధికార, రాజకీయ అండదండలు ఏమేర ఉన్నాయనేది అర్థమవుతుంది. గతంలో మూడు లారీలు పట్టిచ్చామని, వాటిని చిన్నపాటి ఫైన్‌తో వదిలేశారని, తర్వాత మేము అడ్డుకోబోతే పోలీసులు, అధికార పార్టీ నాయకులతో బెదిరింపులకు పాల్పడ్డారని, భయంతో మేముకూడా వదిలేశామని, పెదకొండూరు వాసులు చెబుతున్నారు. అసలే ఎన్నికల వేళ, అధికార పార్టీ అభ్యర్థులకూ ఖర్చులు ఉండటంతో రోజువారీ ఖర్చులు మేమే చూసుకుంటున్నామని చెప్పటం కొసమెరుపు.

రైల్వే బ్రిడ్జిలు రాలేదు

- ఊసేలేని ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు
- గుంటూరులో ఆరు బ్రిడ్జిలపై జగన్ హామీ గాయబ్
- రూ.150 కోట్లతో శంకర్‌విలాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏమైందో
- ఐదేళ్లుగా పూర్తికాని నందివెలుగు రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు

గుంటూరు(కార్పొరేషన్), ఏప్రిల్ 21: రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా విస్తరించిన గుంటూరు నగరంలో ట్రాఫిక్ కష్టాలతో వాహన చోదకులు అల్లాడుతుంటారు. గేటు వేస్తే వాహనాల బారులు తీరుతుంటాయి. మళ్లీ గేటు వేసే సమయం వచ్చినా.. పట్టాలపై రైలు సమీపిస్తున్నా వాహనాలను కంట్రోల్ చేయడం కష్టంగా ఉంటోంది. ఒక్కోసారి తప్పనిసరి పరిస్థితుల్లో రైళ్లు నిలిచిన సంద ర్భాలు ఉన్నాయంటే గేటు ఉన్న ప్రాంతంలో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో గత టీడీపీ ప్రభు త్వ హయాంలో పలు ప్రాంతాల్లో ఆర్‌వోబీలు, ఆర్‌యూ బీల ఆవశ్యకతను గుర్తించి ప్రణాళికలు రూపొందిం చింది. రైల్వే అధికారుల సమన్వయంతో ప్రతిపాదనలు కూడా రూపొందించింది. అయితే ఎన్నికలు రావడం వైసీపీ అధికారం చేపట్టడం జగన్ ముఖ్యమంత్రిగా రావ డంతో రైల్వే బ్రిడ్జిల ప్రతిపాదనలు మూలకు చేరాయి. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత నగరానికి వచ్చిన సందర్భంలో ఇక్కడి ఎమ్మెల్యేలు, నగర మేయర్ తది తరులు ఆర్‌వోబీలు, ఆర్‌యూబీల ఆవశ్యకత వివరిం చగా స్పందించి ఆరు బ్రిడ్జిలకు ఆమోదం తెలిపారు. రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని, శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.150 కోట్లు మంజూరు చేస్తు న్నట్లు జగన్ వైసీపీ ప్రజాప్రతినిధులకు తెలిపారు. శ్యామలానగర్, నెహ్రూనగర్ బ్రిడ్జి పనులను కూడా ప్రారంభిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఇంకేముంది త్వరలో నగరంలోని రైల్వే బ్రిడ్జిలను నిర్మిస్తామని వైసీపీ నాయకులు డబ్బా కొట్టారు. అయితే రెండున్నరేళ్లుగా వాటి ఊసే లేకుండా పోయింది.

ఆగిపోయిన నందివెలుగు బ్రిడ్జి పనులు

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నందివెలుగు రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను రూ.5 కోట్లతో చేపట్టారు. టీడీపీ అధికారంలో ఉన్నంత వరకు శరవేగంగా పనులు జరిగాయి. ఎన్నికల అనం తరం వైసీపీ పాలకులు ఆ పనులను ఆపేశారు. కేవలం రైల్వే ట్రాక్‌పైన బ్రిడ్జి నిర్మాణ పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. అయినా ఐదేళ్లుగా ఆ పనుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. నెహ్రూనగర్, సంజీవయ్యనగర్, శ్యామలానగర్ ప్రాంతాల్లోని రైల్వే గేట్ల వద్ద రాకపోకల ఇబ్బందులను గుర్తించిన టీడీపీ ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించింది. వీటిపై జగన్ హామీ ఇచ్చినా అమలు చేయడంలో విఫలయ్యారు. మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మొదటి దశలో గడ్డిపాడు రైల్వే గేట్ నుంచి కాకాని రోడ్డు వరకు మెగా ఫ్లైఓవర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిపాదనలను కూడా వైసీపీ ప్రభుత్వం పక్కన పడేసింది.



అరండల్‌పేట ఫ్లైఓవర్





నందివెలుగు రోడ్డులో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు

మహిళా సాధికారతే లక్ష్యం

- చంద్రబాబు, లోకేశ్‌లకు ఎన్టీఆరే స్ఫూర్తి
- లోకేశ్ సొంత ఖర్చుతో 29 సంక్షేమ కార్యక్రమాలు
- స్త్రీశక్తి ద్వారా రెండు వేల మంది మహిళలకు శిక్షణ
- స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో బ్రాహ్మణి భేటీ



నారా బ్రాహ్మణికి జ్ఞాపిక అందజేస్తున్న మహిళలు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 21: స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు.. రాష్ట్రంలో తొలిసారిగా పద్మావతి మహిళా యూనివర్సిటీని నెలకొల్పారు.. ఆయన స్ఫూర్తితోనే చంద్రబాబు, లోకేశ్‌లు మహిళా సాధికారతే లక్ష్యంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.. అని నారా బ్రాహ్మణి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆది వారం మంగళగిరి వీటీజేఎం డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో స్త్రీశక్తి లబ్ధిదారులు, మహిళా మిత్రలు, డ్వాక్రా మహిళ లతో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ మంగళగిరిలో స్త్రీశక్తి ద్వారా రెండు వేల మందికి టైలరింగ్, బ్యూటిఫికేషన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం తో పాటు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్లు, వృత్తి పరమైన పరికరాలు అందజేశామన్నారు. మహిళా సాధికా రతను మాటల్లో కాకుండా చేతల్లో చూపిం చిన వ్యక్తి లోకేశ్ అన్నారు. వివాహం అనంతరం తాను విదేశాల్లో చదువుకునేందుకు లోకేశ్ ఎంతో ప్రోత్సా హం అందించారని, నేడు హెరిటేజ్, బసవ తారకం సంస్థలకు డైరెక్టర్‌గా ఉండి సమర్థవం తంగా నడు పుతున్నానంటే.. ఆ విజయం వెనుక లోకేశ్ ఉన్నారని చెప్పారు. 2019 ఎన్నికల్లో మంగ ళగిరి నుంచి లోకేశ్ ఓడిపోయినప్పుడు తామెంతో బాధపడ్డామన్నారు. అయినా, మంగళగిరి ప్రజల ను కుటుంబ సభ్యులుగా భావించి ఎంతో సేవ చేశారని, సొంత డబ్బులతో 29 సంక్షేమ కార్యక్ర మాలను నిర్విరామంగా కొనసాగించారని తెలిపారు. అధికా రంలో లేకుండానే ఇంత చేస్తే.. ఆయనను గెలిపిస్తే మరెన్ని కార్యక్రమాలు అమలు చేయగలరో మహిళలంతా ఆలోచించాలని కోరారు. చంద్రబాబుపై నమ్మకంతో భూములిచ్చిన అమరావతి రైతులు ఇప్పుడు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారికి కౌలు కూడా సరిగ్గా అందడం లేదన్నారు. ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వారికి పరిపాలన చేతకాకపోవడం వల్లనే విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ఏనాడూ కరెంటు చార్జీలను పెంచలేదన్నారు. విద్యుత్ సంక్షోభం కారణంగా రాష్ట్రానికి పరిశ్రమలు కూడా రావడం లేదన్నారు. రాష్ట్రం పూర్వవైభవం సాధించాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలన్నారు.



బేతపూడి మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలతో బ్రాహ్మణి

గుంటూరు రూరల్ వార్తలు

మంగళగిరి తాడికొండ ప్రత్తిపాడు

చిలువూరులో టీడీపీ ఎన్నికల ప్రచారం



బాబు సూపర్-6 పథకాల ప్రయోజనాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు

దుగ్గిరాల, ఏప్రిల్ 21: చిలువూరులో టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ బలపరచిన మంగళగిరి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్‌కు అఖండ విజయం చేకూర్చాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ బాబు సూపర్-6 కరపత్రాలను ఆదివారం సాయంత్రం ప్రజలకు అందించారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, చిరువ్యాపారులు సైతం ఆర్థికాభివృద్ధిని సాధించే విధంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. గుంటూరు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖరరావు, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ తిరుగుతూ చేస్తున్న టీడీపీ ప్రచారానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత అన్నారు. తోటకూర సీతారామయ్య, ఎంపీటీసీ జబీన్, సాదిక్, నిజాముద్దీన్, జలాలుద్దీన్, చిలువూరు శేషగిరి, టీఎన్ ఎస్ఎఫ్ నాయకుడు పినపాటి జీవన్, షేక్ జలాల్, జానీబాషా, చిలువూరు ఏసుపాదం, ఇందుపల్లి బాల, సత్తార్, బాజి, జిలాని పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఎన్‌డీఏ కూటమితోనే సాధ్యం

● ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఏసుపాదం

పెదనందిపాడు, ఏప్రిల్ 21 : ఎస్సీ వర్గీకరణ ఎన్డీయే కూటమితోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఏసుపాదం అన్నారు. మండ ల పరిధిలోని పాలపర్రులో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి బూర్ల రామాంజనేయులుకు మద్దతుగా ఆదివారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి, ప్రజాసంక్షేమం తిరిగి రావాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. 23న గుంటూరులో పార్లమెంట్ స్థాయి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహిస్తామని, ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తారని, సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ కారుమూరి అంకయ్య, పాలెపు రమేష్, పెద్దిపాగ యాకోబు, బోయాజు, నూతక్కి వాసు, మహేష్, విజయ్ పాల్గొన్నారు.

నేడు సీపీఎం అభ్యర్థి జొన్నా నామినేషన్



సమావేశంలో మాట్లాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థి జొన్నా శివశంకర్

మంగళగిరి సిటీ, తాడేపల్లి, ఏప్రిల్ 21: ఇండియా కూటమి బలపరిచిన మంగళగిరి సీపీఎం అభ్యర్థి జొన్నా శివశంకర్ సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం పది గంటలకు చిల్లపల్లి కల్యాణ మండ పంలో సభ జరుగుతుందని, సభ అనంతరం ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత లింగంశెట్టి ఈశ్వరరావు హాజరవుతారని, ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో సీపీఎం నేతలు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సోలా ముత్యాలరావు, చింతా శ్రీరామ్, బూరుగ వెంకటేశ్వర్లు, సీపీఐ నేతలు తుడిమెల్ల వెంకటయ్య, కాంగ్రెస్ నేత దర్శనపు శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు

● సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 21: బీజేపీ ప్రమాదాన్ని గుర్తించకపోతే ప్రాంతీయ పార్టీలన్నీ కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మంగళగిరి మండలం కాజ గ్రామంలో సీపీఎం నేత ఈదా ఎర్రసాంబిరెడ్డి 12వ వర్ధంతి సభ ఆదివారం జరిగింది. నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రామారావు మాట్లాడుతూ ఎర్రసాంబిరెడ్డి గ్రామంలో పార్టీ నిర్మాణానికి విశేష కృషి చేశారని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టుకుని ముఖ్య నాయకులు, ముఖ్యమంత్రులను సైతం అరెస్టులు చేసి జైళ్లలో పెడుతుందన్నారు. ఎన్నికల బాండ్ల కొనుగోలు కుంభకోణం దేశంలోనే అతి పెద్ద స్కాం అన్నారు. అత్యంత ఎక్కువ బాండ్లు కలిగిన బీజేపీ నేతలను ఎందుకు జైల్లో పెట్టడంలేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రమాదాన్ని గుర్తించ కుండా రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్షాలు బీజేపీకి వంత పాడుతున్నాయని విమర్శించారు. మంగళగిరిలో సీపీఎం అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈదా ప్రతాప్ రెడ్డి, ఈమని అప్పారావు, లక్ష్మీకాంతమ్మ, బి.కోటేశ్వరీ, ఉమా మహేశ్వరరెడ్డి, సింహాద్రి విజయలక్ష్మి, తమ్మా ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం

● లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదరి రాణి రుద్రమదేవి

బెల్లంకొండ, ఏప్రిల్ 21: ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం రెండు కావాలంటే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదరి రాణి రుద్రమదేవి పేర్కొన్నారు. ఆదివారం బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. రాణిరుద్రమాదేవి గ్రామానికి వస్తున్నారని తెలియగానే మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, సత్యనారాయణ ఘన స్వాగతం పలికి గ్రామంలోకి తీసుకువెళ్లారు. అనంతరం ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఐదేళ్ల పరిపాలనలో పార్లమెంట్‌లో ఉన్న నియోజక వర్గాలను అభివృద్ధి పరిచారని ఆమె సూచించారు. ఆంధ్ర రాష్ట్రానికి విజన్ గల నేత చంద్రబాబు అని, ఆయనను ముఖ్యమంత్రిని చేసుకుంటే అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు పేదలకు అందుతాయన్నారు. అనంతరం మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ప్రచారం నిర్వహించి లావు శ్రీ కృష్ణదేవరాయలను, పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు లక్ష్మీనారాయణ, ఈమని వెంకటేశ్వర్లు, వెంకటరావు, బుల్లోడు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కన్నా ప్రత్యేక పూజలు

● నామినేషన్‌కు భారీగా తరలిరావాలని ప్రజలకు పిలుపు

రాజుపాలెం,ఏప్రిల్21:మండలంలోని దేవరంపాడు కొండపై ఉన్న నేతి వెంకన్న స్వామి, బెల్లంకొండ అడ్డరోడ్డు సమీపంలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో ఆదివానం సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో నామినేషన్ పత్రాలనుస్వామి వారిముందు ఉంచి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు తన నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలందరూ భారీగా వచ్చి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కన్నా వెంట మండల టీడీపీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, జనసేన పార్టీ అధ్యక్షుడు తోట నరసయ్య, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, నియోజకవర్గ నాయకులు డాక్టర్ పవన్‌కుమార్, మాజీ జెడ్పీటీసి మర్రి వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ కణదం పద్మశ్రీను, నర్రా బాబురావు, గుత్తా వెంకట్రావు, పార్లమెంటు నాయకులు అంకాళ్ల ప్రభుదాసు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనగపూల వెంకయ్య, షేక్ అల్లాబక్షు తదితరులు ఉన్నారు.

సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

● రిటర్నింగ్ ఆఫీసర్ శ్యాంప్రసాద్

టెయిల్‌పాండ్ గెస్ట్ హౌస్(రెంటచింతల) ఏప్రిల్ 21 : మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లయితే ఓటర్లు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని పల్నాడు జిల్లా జేసీ ,మాచర్ల ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఆదివారం టెయిల్‌పాండ్ ప్రాజెక్టు అతిథి గృహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ఏమైనా సందేహాలుంటే కమాండ్ కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

స్త్రీశక్తి సంఘాలను బలోపేతం చేస్తాం

● మహిళలతో భేటీలో నారా బ్రాహ్మణి స్పష్టం

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 21: మహిళా సాధికారతే లక్ష్యంగా స్త్రీశక్తి సంఘాలను బలోపేతం చేస్తామని నారా బ్రాహ్మణి తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక వీటీజేఎం డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో స్త్రీశక్తి లబ్ధిదారులు, మహిళా మిత్రలు, డ్వాక్రా మహిళలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ లోకేశ్ గెలిచిన తర్వాత స్త్రీశక్తి సంఘాలను మరింత బలోపేతం చేసి నెక్స్ట్ లెవల్‌కు తీసుకువెళతామన్నారు. మిర్చి కంపెనీలో పనిచేసే మహిళా కూలీలు, మల్లె తోటల్ల పనిచేసే మహిళలను కలిసి వారి సాధకబాధకాలు తెలుసుకున్నానని చెప్పారు. అధిక ధరలు, పెరిగిన విద్యుత్ చార్జీలు, సంక్షేమ పథకాల అమలులో కోత, డ్రగ్స్, నాసిరకం మద్యం మహమ్మారి కారణంగా తమ కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు వారి ద్వారా తెలుసుకున్నాని చెప్పారు. నియోజకవర్గంలో సమస్యలన్నింటినీ పరిష్కరించి మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలన్న లోకేశ్ సంకల్పానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. అనంతరం స్త్రీశక్తి ద్వారా శిక్షణ పొందిన మహిళలు తాము రూపొందించిన డిజైన్లను బ్రాహ్మణికి చూపించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ అభిప్రాయాలను



సమావేశంలో మాట్లాడుతున్న నారా బ్రాహ్మణి

మహిళలకు ఎంతో ఉపయోగకరం : భారతి

స్త్రీశక్తి ద్వారా చేపట్టిన కార్యక్రమాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర ధరలు, చార్జీలు విపరీతంగా పెరిగిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మేమంతా స్త్రీశక్తిలో శిక్షణ పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకున్నాం.

సొంత కాళ్లపై నిలబడ్డాం : నాగమణి

తమ లాంటి ఎంతో మంది మహిళలు స్త్రీశక్తిలో శిక్షణ పొంది సొంత కాళ్లపై నిలబడ్డాం. శిక్షణ ఇవ్వడమే కాకుండా స్వయం ఉపాధికి సహకారం అందించడం గొప్ప విషయం.

డ్వాక్రా మహిళలపై ప్రభుత్వం చిన్నచూపు : వాసంతి

1995లో డ్వాక్రా సంఘం పెట్టినప్పుడు యూనిట్లన్నీ విజయవంతంగా నడిచాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక డ్వాక్రా మహిళలను చిన్నచూపు చూసింది. రాబోయే రోజుల్లో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలి.

కలను సాకారం చేసుకున్నా : వరలక్ష్మి

కుట్టుమిషన్ నేర్చుకోవాలనే కోరిక ఉండేది. స్త్రీశక్తి ద్వారా లోకేశ్ టైల రింగ్, బ్యూటిఫికేషన్ శిక్షణ ఏర్పాటు చేశారని తెలుసుకుని.. టైలరింగ్‌లో శిక్షణ పొంది నా కలను సాకారం చేసుకున్నాను.

మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి : చెన్నకేశ్వరి

మేము తయారు చేసిన ఉత్పత్తులను ఎలా మార్కెటింగ్ చేసుకోవాలో తెలియడంలేదు. మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తే మాకు మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది.



హాజరైన స్త్రీశక్తి లబ్ధిదారులు, మహిళా మిత్రలు, డ్వాక్రా మహిళలు

జగన్ చెప్పేవి ఆదర్శాలు.. చేసేవి అపకారాలు

● ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్

ఫిరంగిపురం, ఏప్రిల్ 21: జగన్ చెప్పేవి ఆదర్శాలు... చేసేవి అపకారాలని ఆదివారం ఫిరంగిపురంలోని ఎస్సీ కాలనీ, శాంతిపేటలలో పర్యటించిన నియోజకవర్గ ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. నా ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు అంటూ ప్రేమ ఒలకబోసి ఎస్సీలకు 27 పథకాలు తీసివేసి, బీసీలకు రిజర్వేషన్‌లు తగ్గించి మైనార్టీలకు ఇచ్చే పథకాలను కూడా రద్దు చేశారని ఆయన దుయ్యబట్టారు. చేనేతలకు ఇచ్చే రాయితీలను కూడా రద్దు చేశారన్నారు. అమరావతి రాజధానిలోనే ఉండాలని అసెంబ్లీలో చెప్పిన జగన్ గద్దెనెక్కాక మాట మార్చి మడమ తిప్పి మూడు రాజధానులంటూ రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశారన్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీలపై వైసీపీ నాయకుల దాడులు, దమనకాండ సాగిస్తుంటే కేసులు కూడా పెట్టనీయకుండా నిందితులకే మద్దతు పలికారన్నారు. విద్యార్థులకు ఫీజులు కూడా సరిగా కట్ట లేని దౌర్భాగ్య పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. టీడీపీకి ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజారంజక పాలన వస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, జనసేన నాయకులు జ్యోతి, టీడీపీ మండల అధ్యక్షుడు మండవ నరసింహారావు, కటికల అప్పారావు, పీ లూర్దయ్య, యోహాన్, కొలగాని కొండలు, బుజ్జి, ఎస్టీయూ రామకృష్ణ పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్



మేడికొండూరు మండలం వరగానిలో టీడీపీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్

వరగానిలో వైసీపీని వీడి టీడీపీలో చేరికలు

మేడికొండూరు, ఏప్రిల్ 21: మండలంలోని వరగాని గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి ఆదివారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వరగాని గ్రామానికి చెందిన పావులూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు చెందిన వారు గుంటూరులోని తెనాలి శ్రావణ్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మండల నాయకులు దండా సాంబిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లిపెద్ది రమేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు పాములపాటి శివన్నారాయణ, ఫిరంగిపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే జీవితాలు బాగుపడతాయి

● వైసీపీ అరాచకపాలనకు స్వస్తి పలకాలి

● గుంటూరు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని

తుళ్ళూరు, ఏప్రిల్ 21: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే జీవితాలు బాగుపడతాయని, అరాచక పాలనకు స్వస్తి పలకాలని గుంటూరు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని తెలిపారు. ఆదివారం తుళ్ళూరు మండలంలోని నెక్కల్లు గ్రామంలో మైనార్టీ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి టీడీపీని గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక అమలుపరిచే సూపర్-6 పథకాలను తెలియజేశారు. మసీదులో ఉన్న మౌజమ్, ఇమామ్‌లకి గౌరవ వేతనాన్ని ఇచ్చింది టీడీపీ ప్రభుత్వమని, అప్పటి నుంచి ఇప్పటిదాక ప్రతి మసీదుకి గౌరవ వేతనం ఇస్తున్నారన్నారు. ముస్లిం సమాజం కోసం ప్రత్యేకమైన పథకాలను ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా సామాజికంగానూ గౌరవంగా బతకటానికి తగిన ఏర్పాటు చేయటానికి టీడీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్‌ను, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాబోయే కాలంలో నిర్వీర్యమైన అమరావతి రాజధానిని పునర్నిర్మించుకొని రాష్ట్ర ఏకైక రాజధానిగా సాధించుకుందామని గని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ మతపెద్దలు, తాడికొండ మాజీ ఎంపీపీ షేక్ రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.



నెక్కల్లులో టీడీపీ సూపర్-6 పథకాలను వివరిస్తున్న అబ్దుల్ గని, రిజ్వానా

'క్యాష్' మహేష్‌రెడ్డిని సాగనంపుదాం..

● యరపతినేని, ఎమ్మెల్సీ జంగా సంయుక్త పిలుపు

దాచేపల్లి, ఏప్రిల్ 21: ఎంతో మంది ప్రాణాలు తీసిన కసాయి ధనదాహానికి, అహంకారానికి నిలువుటద్దంగా వున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని ఓడించడమే మనందరి లక్ష్యమని ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు పిలుపునిచ్చారు. ఆదివారం దాచేపల్లిలోని అచ్చాలగడ్డలో యాదవ సామాజికవర్గానికి చెందిన 50 కుటుంబాలు అభ్యర్థి యరపతినేని, ఎమ్మెల్సీ జంగా సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికార దాహంతో కూడివున్న ఎమ్మెల్యే కాసు గత ఐదేళ్ల పాలనలో 11 మంది టీడీపీ కార్యకర్తలను, 8 మంది చిన్నారులను బలితీసుకున్నారని ఆరోపించారు. కులమతాలకు అతీతంగా నేను, ఎమ్మెల్సీ జంగా పనిచేస్తామని యరపతినేని వివరించారు. గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా కావాలి... అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామాగా గురజాల కావాలని పేర్కొన్నారు. సోమవారం గురజాలలో జరిగే నామినేషన్ పండుగకు గురజాల నియోజకవర్గం నుండి 50 వేల మందికి పైగా ప్రజలు తరలివస్తారని, మీరంతా భాగస్వాములు కావాలని యరపతినేని ప్రజలను ఆహ్వానించారు.


అనంతరం ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ మాచర్ల, గురజాలలో దొరల పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొరలకు డబ్బులు, పదవులే ముఖ్యంగా వున్నాయని ఆరోపించారు. నిన్న దాచేపల్లిలో పర్యటించిన వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ తనపట్ల సానుభూతిగా మాట్లాడటం ఆశ్చర్యంగా వుందన్నారు. నేను డబ్బుల కోసమో....పదవుల కోసమో టీడీపీలో చేరలేదు. నాలుగేళ్లుగా నా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు.. ఈ విషయాన్ని సీఎంకు, పార్టీ పెద్దలకు వివరించాను. మంత్రి హోదాలోవున్న అనిల్‌కుమార్ యాదవ్ కూడా ఏమీ స్పందించలేదు. పల్నాడులో ఓడిపోయే సీటును ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌కు



సభలో మాట్లాడుతున్న యరపతినేని, వేదికపై ఎమ్మెల్సీ జంగా

అప్పగించి వైసీపీ పెద్దలు అనిల్‌కుమార్‌ను బలి పశువుగా చేశారని జంగా ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడులో ఏడు ఎమ్మెల్యే సీట్లు, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు గెలవబోతు న్నారని స్పష్టం చేశారు.

అనంతరం యాదవ సామాజికవర్గానికి చెందిన 50కి పైగా కుటుంబాలు టీడీపీలో చేరగా వారికి యరపతినేని, జంగాలు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. యాదవ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నాయకులు బొంబోతుల శ్రీనివాసయాదవ్‌తో పాటు మరికొంత మంది టీడీపీలో చేరారు. ఆయా కార్యక్రమాలలో బెల్లంకొండ భద్రి, తంగెళ్ల శ్రీనివాసరావు, అంబటి శేషగిరిరావు, డాక్టర్ వరలక్ష్మీ, మునగా నిమ్మయ్య, జడ్పీటీసీ వెంకట కోటయ్య, అంబటి నవకుమార్, భూషణం చెన్నయ్య, అక్కినపల్లి బాలయ్య, అంబటి మల్లి, కొప్పుల గిరీష్‌కుమార్, వేముల తిరుమలకుమార్, మాశెట్టి బుజ్జి, తోట వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



శ్రీనివాసయాదవ్‌ను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న యరపతినేని, జంగా

టీడీపీతోనే బడుగులకు న్యాయం ఎమ్మెల్సీ జంగా

మాచర్ల రూరల్ : టీడీపీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శనివారం రాత్రి కారంపూడి మండలం మిర్యాలలో టీడీపీ నేత బత్తుల శ్రీనివాసరావు గడ్డివాము ట్రాక్టర్‌ను వైసీపీ నేతలు తగులబెట్టడం దుర్మార్గమ న్నారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గ్రామాల్లో అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం మండలంలోని తాళ్లపల్లిలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు, నేరేటి వీరాస్వామియాదవ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నారా లోకేశ్ పర్యటన

మంగళగిరి, ఏప్రిల్ 21: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ సోమవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 8గంటలకు మంగళగిరి మండలం కాజ గ్రామంలోని ఏఆర్ హోమ్స్ జాస్మిన్ అపార్టుమెంటు వాసులతో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు దుగ్గిరాల మండలం పెనుమూలి గ్రామంలో, 5:30 గంటలకు చిలువూరులో, రాత్రి 7 గంటలకు తుమ్మపూడిలో జరిగే రచ్చబండ కార్యక్రమాల్లో లోకేశ్ పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

పెమ్మసాని నామినేషన్‌కు తరలిరావాలి

మంగళగిరి, ఏప్రిల్ 21: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్ నామినేషన్ కార్యక్రమం సోమవారం ఉదయం గుంటూరులో జరుగుతుందని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. ఉదయం 8 గంటలకు గుజ్జనగుండ్ల సెంటరు నుంచి లక్ష్మీపురం రోడ్డు మీదుగా శంకర్ విలాస్ బ్రిడ్జి, హిందూ కాలేజీ మీదుగా కలెక్టరు కార్యాలయంలో పెమ్మసాని చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు చేయనున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఈ నామినేషన్ కార్యక్రమానికి భారీగా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 21: కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తాడేపల్లి మండల అధ్యక్షుడు అమరా సుబ్బారావు చంద్రశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మరో ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు బూర్ల రామాంజనేయులు నామినేషన్

ప్రత్తిపాడు, ఏప్రిల్ 21: ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. దీని కోసం గుంటూరు నుంచి భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉదయం 8.30 గంటలకు గుంటూరు జాతీయ రహదారి నుంచి ప్రారంభమైన ర్యాలీ పుల్లడిగుంట, కోయవారిపాలెం మీదగా ప్రత్తిపాడు చేరుకుంటుంది. అప్పటికే ప్రత్తిపాడుకు కాకుమాను, పెదనందిపాడు నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకుంటారు. అందరితో కలిసి బీ రామాంజనేయులు ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీతో పాటు బీజేపీ, జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బూర్ల రామాంజనేయులు కోరారు.

అంధకారంలోకి రాష్ట్రాభివృద్ధి



తాడికొండలో నిరసనలు వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

తాడికొండ, ఏప్రిల్ 21: మూడు రాజధానుల ప్రకటన చేసి రాష్ట్రాభివృద్ధిని సీఎం జగన్మోహన్‌రెడ్డి అంధకారంలోకి నెట్టారని రైతులు, మహిళలు తెలిపారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా, బిల్డ్ అమరావతి పేరిట తాడికొండలో రైతులు, మహిళలు చేస్తున్న ఆందోళనలు ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయడంతో పాటు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రభుత్వం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వార్థం కోసం రాజధానిని మార్చు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా మహిళలు ఈ విధంగా నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. అభివృద్ధి చేయాల్సిన అమరావతిని పక్కన పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాననటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదా మన హక్కు అని నీతులు చెప్పిన వారు ఇప్పుడు ప్రత్యేక హోదా పేరుగా కూడా తలవటం లేదని ఎద్దేవా చేశారు.

అంబేద్కర్ కాలనీలో చలివేంద్రం ఏర్పాటు

తుళ్లూరు, ఏప్రిల్ 21: మండలపరిధిలోని దొండపాడు అంబేద్కర్ కాలనీలో చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. నెల్లూరు వెంకటేశ్వరావు జ్ఞాపకార్థం కుమారులు వేణు, మురళి ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చటం కోసం వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు ఆవశ్యకతను మాజీ ఎంపీటీసీ సభ్యులు నెలకుదిటి వెంకటేశ్వరావు, మైనేని గిరిజా ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు నెలకుదిటి వెంకటపతిరావు, కాకా నాగేశ్వరావు, ఎస్ రవి, సరిగల కిట్టయ్య గుండిమెడ వెంకట్రావు, అంకాల రవి, అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

భయపెట్టే కొద్దీ బలపడుతూ ఉంటాం

● మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి



బ్రహ్మారెడ్డికి హారతులిచ్చి తిలకం దిద్దుతున్న మహిళ

దుర్గి,ఏప్రిల్ 21: వైసీపీ రౌడీమూకల అల్లర్లు రోజురోజుకు పెరుగుతున్నాయని, మీరు భయపెట్టేకొద్దీ మేం బలపడుతూనే ఉంటామని మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలపరిధిలోని అడిగొప్పుల గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ సూపర్6 పథకాలను ప్రజలకు వివరించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే పిన్నెల్లి హింసాత్మక ఘటనలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని, టీడీపీ నేతలు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులు చేయిస్తున్నాడని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని గ్రామాల్లో అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనతోపాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీకి చెందిన 60 వైసీపీ కుటుం బాలు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, జనసేన సమన్వయకర్త బూసా రామాంజినేయులు, మండల అధ్యక్షుడు జానకి రామయ్య, అడిగొప్పుల గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారాన్ని అడ్డుకునే యత్నం

బెల్లంకొండ, ఏప్రిల్ 21 : బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో నరసరావుపే ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు సోదరి రాణి రుద్రమ దేవి ఆదివారం నాగిరెడ్డి పాలెంలో ప్రచారాన్ని ప్రా రంభించారు. అదే సమయంలో వైసీపీకి చెందిన సుమారుగా పది డీజేలు గ్రామంలో అటూ ఇటు తిరుగుతూ హల్‌చల్ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న వారిని డిస్టబ్ చేస్తున్నాయి. నాయకులు డీజే వారితో మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



మనోహర్‌కు దిష్టితీసి హారతులు పడుతున్న మహిళలు

పట్టణాలకు దీటుగా గ్రామాలను తీర్చిదిద్దుతా

● ఎన్నికల ప్రచారంలో నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, ఏప్రిల్ 21: వైసీపీ పాలనలో అధ్వానంగా తయారైన గ్రామీణ ప్రాంత ప్రజల స్థితిగతులను మెరుగుపరచటంతోపాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దుతానని జనసేన పీఏసీ చైర్మన్, ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెలుగుజన చైతన్య పాదయాత్రలో భాగంగా ఆదివారం నాదెండ్ల మనోహర్ మండలంలోని ఎరుకలపూడి, కఠెవరం గ్రామాల్లో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళుతూ గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించిన మనోహర్ ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గ్రామీణ ప్రాంత సమస్యలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. గతంలో తాను గ్రామాల్లో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించడంతో పాటు వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల దుస్థితిని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా ప్రజలందరికీ మంచి చేసే జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. తొలుత గ్రామంలో పర్యటనకు విచ్చేసిన మనోహర్‌కు ఉమ్మడి పార్టీ శ్రేణులు గజమాలలతో స్వాగతం పలకగా మహిళలు గుమ్మడికాయతో దిష్టితీసి ప్రచార కార్యక్రమాన్ని ముందుకు నడిపారు. ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనోహరం ప్రచారం



ఉమ్మడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తున్న మనోహరం

తెనాలి రూరల్, ఏప్రిల్ 20: ప్రజలకు, ప్రాంతానికి మంచి చేసే నాయకుడు పీఏసీ చైర్మన్, ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించుకుందామని నాదెండ్ల మనోహరం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాదెండ్ల మనోహర్ సతీమణి మనోహరం ఆదివారం మండలంలోని హాఫ్‌పేట, జాకీర్ హుస్సేన్ నగర్‌లలో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహరం గ్రామస్తులతో మాట్లాడుతూ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పలువురు ఉమ్మడి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

పొన్నూరు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా కారుమూరి

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 21: పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడుగా కారుమూరి ప్రకాష్‌ని నియమించారు. స్థానిక గంగానమ్మపేటలోని ఆర్యవైశ్య విద్యానిధి ప్రాంగణంలోని గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యాలయంలో ఆదివారం గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పెండేల సుబ్బారావు, పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా కారుమూరి ప్రకాష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి, సంఘీయుల అభ్యున్నతికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మన్ పెండేల వెంకట్రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



కొల్లిపర మండలం మున్నంగి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ ముమ్మరం

కొల్లిపర, ఏప్రిల్ 21: సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడటంతో పోలీసులు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎస్‌ఐ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ధనం, మద్యం ఆశ చూపి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనదారులు తమ వెంట నగదు తీసుకెళ్లేటప్పుడు నగదుకు సంబంధించిన వివరాలను, ఆధారాలను పోలీసులకు చూపాల్సి ఉంటుందన్నారు. తనిఖీ సమయంలో ఆధారాలు చూపకపోతే సంబంధిత వ్యక్తిపై కేసునమోదు చేసి నగదును, వాహనాన్ని సీజ్ చేయనున్నట్లు తెలిపారు. వాహన దారులు కూడా తనిఖీకి సహకరించాలన్నారు.

నందివెలుగు వద్ద...

తెనాలి రూరల్, ఏప్రిల్ 21: ఎన్నికల కమిషషన్ విధించిన నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని రూరల్ ఎస్‌ఐ కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని నందివెలుగు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో కేంద్రబలగాల సాయంతో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వాహనాలపై రాజకీయ నాయకులు బొమ్మలు, పార్టీ గుర్తులు ఉంచకూడదన్నారు. అదేవిధంగా రూ.50వేలు మించి నగదు బిల్లులు లేకుండా తీసుకువెళ్లకూడదని చెప్పారు. పబ్లిక్ స్థలాల్లో రాజకీయ నాయులు ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇతరత్రా ఏర్పాటు చేయకూడదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు. రూరల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

అందమైన సమాజమే కుందుర్తి కవితా లక్ష్యం

● అమరావతి సాహితీ మిత్రులు సభలో నల్లపనేని విజయలక్ష్మి



సాహితీవేత్తలను సత్కరిస్తున్న రావి రంగారావు తదితరులు

గుంటూరు, ఏప్రిల్ 21: అందమైన సమాజం కోసం కుందుర్తి కవిత్వం రాశారని ప్రముఖ సాహిత్య విశ్లేషకులు నల్లపనేని విజయలక్ష్మి తెలియజేశారు. గుంటూరు బ్రాడీపేటలోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆదివారం 'అమరావతి సాహితీ మిత్రులు' నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. సరళ సుందర శైలి జన సామాన్యానికి అవసరం అని భావించారని, వచన కవిత్వాన్ని ఒక ఉద్యమ స్థాయిలో ప్రచారం చేశారని ఆమె వివరించారు. అమరావతి సాహితీ మిత్రులు, సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు సభకు అధ్యక్షత వహించారు. ఆయన రూపొందించిన వచన కవిత మూల్యాంకనం స్కేలును సభలో వివరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చిట్టిప్రోలు వెంకటరత్నం తుమ్మల రచించిన 'అమర జ్యోతి' గురించి ప్రసంగించారు. 'ఈ మాసం' కవిగా డాక్టర్ మైలవరపు లలితకుమారి వినిపించిన అనేక కవితలు సభికులను ఆకర్షించాయి. సంస్థ కన్వీనర్ పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన కవి సమ్మేళనంలో గోలి హనుమత్ శాస్త్రి, వీవీ రావు, బలభద్రపాత్రుని ఉదయ శంకర్, చల్లా సత్యవతి, యక్కంటి పద్మావతి, శేషుమాంబ, నల్లాన్ చక్రవర్తుల సుధా మైథిలి, పూసపాటి కృష్ణ సూర్యకుమార్ మొదలైన వారు కవితలు వినిపించారు. 'నిక్కచ్చి కవిత'కు ఎంపికైన గోలి హనుమత్ శాస్త్రిని, ఈ మాసం కవిగా పాల్గొన్న డాక్టర్ లలిత కుమారిని, భాగ్యలక్ష్మి, డాక్టర్ టి.సేవకుమార్ తదితరులు సత్కరించారు.

టీడీపీతోనే ముస్లింల సమాజానికి వెలుగులు



నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ముస్లిం కుటుంబాలు, పట్టణంలో ర్యాలీ చేస్తున్న ముస్లింలు

● మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

● టీడీపీలో చేరిన న్యాయవాది మగ్బుల్ బేగ్ తదితరులు

● పట్టణంలో అట్టహాసంగా ముస్లింల ర్యాలీ

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 21: తెలుగుదేశం పార్టీతోనే ముస్లిం సమాజానికి వెలుగులు సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఆదివారం పొన్నూరు పట్టణానికి చెందిన న్యాయవాది మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు మగ్బుల్ బేగ్, సోదరులు, పలు ముస్లిం మైనార్టీ కుటుంబాలు నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలో ముస్లింల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన సభలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మగ్బుల్‌బేగ్ సోదరుడు తజ్ముల్‌బేగ్ తన చిన్ననాటి స్నేహితుడు అన్నారు. తన రాజకీయ ఆరంభం నాడే తజ్ముల్‌బేగ్ తనపై పోటీ చేశాడన్నారు. సిద్ధాంతాల పరంగా పోరాడామే తప్ప తమ మధ్య వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. ఐదేళ్ల నుంచి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో వ్యక్తిగత విద్వేషాలే ప్రాతిపదికగా రాజకీయాలు నడిచాయన్నారు. విభేదించే వాళ్లను అణగతొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. తాము ఎన్నో రోజులుగా తజ్ముల్ సోదరులను పార్టీలోకి రమ్మని ఆహ్వానించినట్లు చెప్పారు. ఎందుకంటే ఇలాంటి వారు ఉండాల్సిన స్థానం తెలుగుదేశం పార్టీ అన్నారు. సమాజానికి మంచి చేయాలనుకునేవారు, కష్టంలో ఉన్నవారికి అండగా నిలబడాలనుకునేవాళ్లకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ స్వాగతం పలుకుతుందన్నారు. ముజీబ్ మాస్టార్ లాంటి చదువుకున్న వారు మంచి చెడులను ప్రజలకు తెలియజెప్పి ముస్లిం సమాజానికి మంచి జరిగేలా ప్రభావితం చేయాలని కోరారు. అలాంటి వారితో కలిసి నడవటానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి పక్షనేతగా జగన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారన్నారు. పదవిలోకి వచ్చాక ఒక హామీ కూడ నెరవేర్చలేదని అన్నారు. ఉర్దూ టీచర్ల పోస్టుల విషయంలో రిజర్వేషన్లను ఓపెన్ క్యాటగిరి కింద టీడీపీ తీసుకురావటంతో పొన్నూరులోనే ఎంతో మంది ఉర్దూ టీచర్లుగా ఉద్యోగాలు పొందారని గుర్తుచేశారు. ప్రభుత్వ విధానాలనేవి ఉద్యోగ కల్పనలా ఉండాలన్నారు. పొన్నూరు గంజాయికి కేంద్రంగా మారిందని ఆరోపించారు. ముస్లిం సమాజం వ్యతిరేకిస్తున్న ఎన్‌ఆర్‌సీ వంటి చట్టాలు అమలుకు మద్దతు ఇచ్చింది వైసీపీ అని తెలిపారు. తమతో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని నరేంద్రకుమార్ స్పష్టం చేశారు.

టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

టీడీపీలోకి 50 ముస్లిం కుటుంబాలు నరేంద్ర కుమార్ సమక్షంలో ఆదివారం చేరారు. వీరిలో సీనియర్ న్యాయవాది మక్బూల్ బేగ్, అక్బాల్ బేగ్, అబ్దుల్లా బేగ్, మహిళ న్యాయవాది సోనీ అహ్మద్, సిద్ధ పావని న్యాయవాది, తాజ్ మహమూద్ బేగ్, తాజ్ మన్సూర్ బేగ్, షేక్ హమీద్, షేక్ సైపుల్లా, వంశీ దీపక్, అబ్దుల్ వహీద్ రైల్వే వాహిద్, ముజీర్, బ్రహ్మారెడ్డి, కుమారి, తేజ, మస్తాన్‌వలి, భవాని ప్రసాద్, హనుమంతరావు, మతిన్, ముస్తాక్, షేక్ సుభాని, కొమ్మినేని మురళిచౌదరి, రవికుమార్, షేక్ ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఆంక్షలు, కోతలు లేని లేని సంక్షేమం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 21: ఎన్నికల అనంతరం రాబోతున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆంక్షలు, కోతలు లేని సంక్షేమాన్ని అందిస్తామని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో నవరత్నాల హామీలన్నీ ప్రచారం గొప్ప, అమలు అధ్వానంగా ఉందన్నారు. రానున్న ప్రభుత్వంలో అలాంటి కోతలు లేకుండా చూస్తామన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ టీడీపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు కోరుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని సమకూరుస్తామని ప్రత్తిపాటి, భవన నిర్మాణానికి తన ఎంపీ నిధులు కేటాయిస్తానని లావు హామీ ఇచ్చారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో తెలుగుదేశం 34శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్ పదిశాతం కోత విధించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారన్నారు. అనంతరం లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ బీసీ వర్గాల సంక్షేమానికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ బీసీ డిక్లరేషన్ ప్రకటించారని, అది వారికి రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్, రక్షణ కోసం ప్రత్యేక చట్టం, సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు, ఉప ప్రణాళికతో ఐదు సంవత్సరాల్లో రూ.1.50 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. శాసనసభకు ప్రత్తిపాటిని, పార్లమెంట్‌కు శ్రీకృష్ణ దేవరాయలను సైకిల్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు హామీ ఇచ్చారు.



నడిగడ్డలో సాగర్ జలాలు చేరక వెలవెలబోతున్న చెరువు, కొప్పుకొండ సమీపంలోని సాగర్‌నీటితో కళకళలాడుతున్న చేపల చెరువులు

చెరువులకు చేరని సాగర్ జలాలు

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల్లో ఆగ్రహం

వినుకొండ, ఏప్రిల్ 21: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు కృష్ణా ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు అధికారులు ఈ నెల 8వ తేదీన సాగర్ కుడి కాల్వకు నీరు విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా గ్రామాల పరిధిలోని తాగునీటి చెరువులను నీటితో నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకున్నారు. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది కొరతతో చెరువులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు నీరు చేరకపోవడంతో గ్రామాల్లోని రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకటీగలపాలెం మేజర్ కాల్వ నుంచి నడిగడ్డ తాగునీటి చెరువుకు నీరు నింపాల్సి ఉంది. కాని అధికారులు నిర్లక్ష్యం కారణంగా నేటికీ చెరువుకు పూర్తిస్థాయిలో నీరు చేరిన దాఖలాలు లేవు. అక్రమ తూములు, అడ్డీలతో కాల్వ నుంచి నీటిని పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాగర్‌లో నీరు అడుగంటడం, ఎండలు తీవ్రత అధికంగా ఉండడంతో తాగునీటికి ప్రాధాన్యం పెరిగింది. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కాల్వపై అధికారులు కన్నెత్తిచూసిన దాఖలాలు లేకపోవడంతో అక్రమ తూముల ద్వారా తాగునీరు వృథాగా పోతోంది. కాల్వ సమీప గ్రామాల్లోని చేపల చెరువులకు ఇప్పటికే నీటిని నింపి ప్రజలకు అవసరమైన తాగునీటికోసం నడిగడ్డ చెరువునకు నీరును చేరవేస్తున్న దాఖలాలు లేవు. నడిగడ్డ సమీపంలో తూములు మూయకపోవడంతో కాల్వ నీరంతా పంట పొలాలకు చేరడంతో ఆ ప్రాంతంలోని రైతులు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. నేడే రేపో కాల్వ నీరు కట్టేసే అవకాశం ఉందని అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికి నడిగడ్డ మంచినీటి చెరువును పూర్తిసామర్థ్యంతో నింపాలని గ్రామస్థులు కోరుతున్నారు.



చీకటీగలపాలెం మేజర్ పరిధిలో పంట పొలాల్లో వృథాగా పోతున్న తాగునీరు



పంట పొలాల్లో వృథాగా పోతున్న సాగర్‌నీరు

రహదారుల అభివృద్ధి విస్మరించిన వైసీపీ ప్రభుత్వం

● ప్రమాదభరితంగా మారిన గ్రామీణ రోడ్లు

● నీటి మూటలుగా మారిన మంత్రి హామీలు

కొల్లూరు, ఏప్రిల్ 21 : ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేమూరు నియోజకవర్గంలో తమ ఓట్లతో గెలిచి మంత్రి పదవి కూడా చేపట్టిన వ్యక్తి గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని పెసర్లంక, పోతార్లంక, బొద్దులూరుపాడు, రావికంపాడు గ్రామాలకు వెళ్లే రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని, వాటికి కనీస మరమ్మతులు చేయాలని పలుమార్లు మంత్రి నాగార్జున దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో నేటికి ఆ రహదారులు మరింత ప్రమాదభరితంగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. లంక గ్రామాల నుంచి దోనేపూడి, కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రతిరోజు ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వస్తుంటారు. వర్షాకాలంలో ఆయా రహదారులపై వర్షపు నీరు ఉండి ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియక ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలు. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ మేరుగు నాగార్జున తాను గెలిచిన వెంటనే మొట్టమొదట దెబ్బతిన్న రహదారుల స్థానంలో నూతన రహదారులు ఏర్పాటు చేయిస్తానని హామీలు గుప్పించారు. గెలిచి మంత్రి పదవి చేపట్టినా ఆ రహదారులు ఊసే ఎత్తకపోవడంతో ప్రజలు విమర్శిస్తున్నారు.



దెబ్బతిని రాళ్లు లేచిన రావికంపాడు రహదారి



అధ్వానంగా పోతార్లంక రహదారి



శ్రీ రత్నకు జ్ఞాపికను అందిస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

పెమ్మసానిని మీలో ఒకడిగా ఆశీర్వదించండి

● పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న

తెనాలి రూరల్, ఏప్రిల్ 21: ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను మీలో ఒకడిగా భావించి ఆశీర్వదించాలని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న అన్నారు. ఆదివారం పట్టణంలోని గౌతమ్‌గ్రాండ్ హోటల్లో పట్టణ బ్రాహ్మణ సంఘస్థుల కుటుంబాలతో పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరత్న మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రం కోసం భవిష్యత్తు తరాలకు మంచి చేయడం కోసం రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. ఎన్‌ఆర్‌ఐగా, వ్యాపారవేత్తగా మంచి స్థాయిలో ఉన్నా సొంత గడ్డకు ఎంతోకొంత సేవ చేసి రుణంతీర్చుకోవాలని రాజకీయాల్లోకి చంద్రశేఖర్ వచ్చారని, డబ్బు కూడబెట్టాలనే దురుద్దేశం ఏ మాత్రం లేదన్నారు. ప్రజలకు అండగా నిలుస్తు వారి అభ్యున్నతికి పాటుబడాలన్న తన భర్త కలను నెరవేర్చేలా మంచి వైపు నడిచే పెమ్మసాని చంద్రశేఖర్‌ను రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తొలుత సమావేశానికి విచ్చేసి శీరత్నకు బ్రాహ్మణ సంఘపెద్దలు జ్ఞాపికను అందించి ఆమెకు స్వాగతం పలికారు. పలువురు బ్రాహ్మణ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు

● సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 21: బీజేపీతో ప్రాంతీయ పార్టీలన్నీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మంగళగిరి మండలం కాజలో సీపీఎం నేత ఈదా ఎర్రసాంబిరెడ్డి 12వ వర్ధంతి సభ ఆదివారం జరిగింది. నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రామారావు మాట్లాడుతూ ఎర్రసాంబిరెడ్డి గ్రామంలో పార్టీ నిర్మాణానికి విశేష కృషి చేశారన్నా రు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టుకుని ముఖ్య నాయకులు, ముఖ్యమంత్రులను సైతం అరెస్టులు చేసి జైళ్లలో పెడుతుందన్నారు. ఎన్నికల బాండ్ల కొనుగోలు కుంభకోణం దేశంలోనే అతి పెద్ద స్కాం అన్నారు. అత్యంత ఎక్కువ బాండ్లు కలిగిన బీజేపీ నేతలను ఎందుకు జైల్లో పెట్టడంలేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రమాదాన్ని గుర్తించ కుండా రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్షాలు బీజేపీకి వంత పాడుతున్నాయని విమర్శించారు.

తెనాలి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వ్యాపారవేత్త బాషీద్

తెనాలి అర్బన్, ఏప్రిల్ 21: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త షేక్ బాషీద్‌కు కాంగ్రెస్ పార్టీ తెనాలి అసెంబ్లీ టిక్కెట్ కేటాయించింది. సోమవారం నామినేషన్ వేయనున్నానని, నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. పార్టీ నాయకులు పొన్నూరు శశి, వేజండ్ల శంకరరావు, శివకుమార్, స్టీవెన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా అమలు కాని ఎన్నికల ప్రవర్తనా నియామవళి

తెనాలి అర్బన్, ఏప్రిల్ 21 : ఎన్నికల ప్రవర్తనా నియామవళి వచ్చి నెల రోజులైనా సక్రమంగా అమలు కావటం లేదు. రూరల్ మండలం పెదరావూరు కాల్వ కట్టపై ఉన్న చెత్త సేకరణ షెడ్డుకు వేసిన వైసీపీ రంగులను ఇంకా తొలగించలేదు. మార్చి 16న ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి కొన్ని చోట్ల రంగుల తొలగింపు, శిలాఫలకాలపై పేపర్లు అంటించడం, విగ్రహాలను గుడ్డలతో కప్పి వేయడం వంటివి చేశారు. కానీ కొన్నిచోట్ల పట్టించుకోకుండా వదిలివేశారు. శిలాఫలకాలపై వేసిన కాగితాలు చిరిగిపోయి మళ్లీ పేర్లు బయటకు కనబడుతూనే ఉన్నాయి. అధికారులు శ్రద్ధచూపి నియామవళిని సక్రమంగా అమలు చేయాలని పలువురు సూచిస్తున్నారు.

రాజ్యలక్ష్మీ అమ్మవారికి వెండి చీర, జాకెట్ బహూకరణ



రజిత పీఠసహిత చీర, జాకెట్ అలంకరణలో రాజ్యలక్ష్మి అమ్మవారు

అమృతలూరు, ఏప్రిల్ 21: మండలపరిధిలోని కూచిపూడి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి దాత వెండి చీర, జాకెట్‌ను ఆదివారం బహూకరించారు. గ్రామానికి చెందిన దాసర వెంకటరత్నం, సీతారావమ్మల జ్ఞాపకార్థం కుమారుడు వెంకట్రావు, శివకుమారి దంపతులు రాజ్యలక్ష్మీ అమ్మవారికి రజిత పీఠసహిత చీర, జాకెట్‌ను ఆలయ అర్చకులకు అందించారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి అలంకరించా రు. కార్యక్రమంలో ప్రకాష్, ఝరీప్రియ, సజ్జా సత్యనారా యణ, పద్మావతి, హేమచంద్ పాల్గొన్నారు.

జంపని హైస్కూల్లో ఒకేషనల్ కోర్సులు

వేమూరు, ఏప్రిల్ 21: మండలంలోని జంపని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో 2024-2025 విద్యాసంవత్సరంలో ఒకేషనల్ కోర్సులు ప్రారంభించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు నరసింహాస్వామి తెలిపా రు. సర్వశిక్షా అభియాన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో జంపని హై స్కూల్‌కు ఒకేషనల్ కోర్సులు ఏర్పాటు చేశారన్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, ఆటో మెకానికల్ కోర్సులను అందిస్తామన్నా రు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని ఆ సందర్భంగా ఆయన కోరారు.



పార్టీలో చేరిన వారితో నసీర్, నంబూరు సుభాని

యువతను మోసగించిన జగన్

● తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్

గుంటూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అందరికి ఉద్యోగాలు అంటూ యువతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసగించారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ మండిపడ్డారు. గుంటూరు రెండో డివిజన్ పరమాయకుంటలో లాయర్ ఉమర్‌అలీ ఆధ్వర్యంలో ఆరిఫ్, ముకేష్, విజయ్‌బాబు, ఉప్పుతల రాజు తదితరులు 80 మంది వైసీపీ యువకులు టీడీపీ చేరారు. వారికి నసీర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పించకపోవటంతో అనేకమంది వలస బాటపట్టారని, నకిలీ ఇళ్ల పట్టాలతో మహిళలను మోసాగించారని, జగన్ చేసిన హామీలు, వాగ్దానాలు బుట్టదాఖలు చేశారని ఆరోపించారు. ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సాయాన్ని మరిచాడని, కరెంట్ బిల్లు మోత మోగించాడని దుయ్యబట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉమ్మడి పార్టీల సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తాడని తెలిపారు. తల్లికి వందనం, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి అద్భుత పథకాలను అమలు చేయనున్నట్టు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా తూర్పు నియోజకవర్గానికి చేసిందేమిలేదని, తన సొంత వ్యాపారాలకే పరిమితమయ్యాడని విమర్శించారు. గుంటూరు 12, 13, 14 డివిజన్లకు చెందిన వైసీపీ ముస్లిం యువకులు జబ్రూల్లా, నజీర్ ఆధ్వర్యంలో 100 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, టీడీపీ నాయకులు భరత్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్ తదితరులు పసుపు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేల్పూరి కిరణ్, వెంకటరమణ, దుర్గాప్రసాద్, కొల్లా శ్రీను, కన్నా, నందూరి సుబ్రహ్మణ్యం, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ హైస్కూల్‌లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం

గుంటూరు(విద్య), ఏప్రిల్ 21 : నగరంలోని ఎల్ఐసీ కాలనీలో గల విజ్ఞాన్ హైస్కూల్‌లో "కాన్వకేషన్" వేడుకలను శనివారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగరంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జీ.ధనుంజయరావు, సైకాలజిస్టు డాక్టర్ శ్రీరమ్య హాజరయ్యారు. యూకేజీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించి ప్రశంసాపత్రాలను గౌరవ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జీ.ధనుంజయరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు అన్ని వసతులను సమకూర్చడమేకాక వారు చదివేటప్పుడు ఏమి చదవుతున్నారు? టీవీ చూసేటప్పుడు వారు ఎటువంటి కార్యక్రమాలను చూస్తున్నారో ఒకవైపు గమనిస్తూ ఉండాలన్నారు. సైకాలజిస్టు డాక్టర్ శ్రీరమ్య మాట్లాడుతూ సమాజానికి మంచి పౌరులను తయారు చేసి అందించే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందని, విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ జోనల్ ఇన్‌చార్జ్ అనురాధ, ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

నేడు అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తక పంపిణీ

గుంటూరు(విద్య), ఏప్రిల్ 21 : స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం ధార్మిక విజ్ఞాన ప్రాంగణం ఆవరణలో ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఈనెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత పుస్తక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాహకుడు లంకా సూర్యనారాయణ పేర్కొన్నారు. ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమాన్ని దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు చిటిపోతు మస్తానయ్య, భారత ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణలు ప్రారంభిస్తారని అన్నారు. పాఠకులు, పుస్తక ప్రియులు తమ వద్ద ఉన్న విలువైన చదివిన పుస్తకాలను మరొకరు చదివేందుకు ఈ పుస్తక పంపిణీ కార్యక్రమంలో అందజేసి వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా పొందవచ్చునని చెప్పారు.

మద్దు రామకృష్ణయ్య చారిటబుల్ ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ



పెన్షన్లు పంపిణీ చేస్తున్న రామకృష్ణయ్య

గుంటూరు(విద్య), ఏప్రిల్ 21: ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పేదలకు, వృద్ధులకు మద్దు రామకృష్ణయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పెన్షన్లు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు మద్దు రామకృష్ణయ్య స్థానిక చుట్టుగుంట లీలా గాయత్రి కోల్డ్ స్టోరేజ్ ప్రాంగణంలో 250 మంది వృద్ధులకు రూ.1200 చొప్పున మూడు నెలల పింఛను మూడు లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పేద వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థులకు, మహిళలకు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎం.జయలక్ష్మి, భావన్నారాయణ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లర్స్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి అభ్యర్థి యరపతినేని

వ్యాపారవర్గాలకు ఆత్మీయుడినే..

● రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నేతలతో యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 21: పిడుగురాళ్ల పట్టణంతో పాటు దాచేపల్లి, గురజాల మండలాల పరిధిలో అన్నిరకాల వ్యాపారవర్గాల వారికి తాను ఆత్మీయుడినేనని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ తాను అధికారంలో వున్నా లేకున్నా తానెప్పుడూ ఆర్యవైశ్యులకు, వ్యాపారులకు విధేయుడిగానే వున్నానని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలురకాల ఆంక్షలతో వ్యాపారాలు చేసుకోలేని దుస్థితి, చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమకు ఏ అవసరం వచ్చినా పిలిస్తే పలుకుతూ 30 ఏళ్లుగా గురజాల ప్రజలకు అందుబాటులో వున్న తనను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సమావేశంలో పలువురు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నేతలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో యరపతినేని పాల్గొన్నారు.

పశ్చిమను గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇస్తా

● గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గెలిచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయడుకు కానుకగా ఇస్తానని గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయన చేతుల మీదుగా మాధవి పార్టీ బీ- ఫారంను అందుకున్నారు. అనంతరం టీడీపీ గుంటూరు జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయగలనని చంద్రబాబు తనను నమ్మి బీ-ఫారం ఇచ్చినందుకు ధన్యవాదులు తెలిపారు. ఆయన తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని తప్పకుండా నిలబెడతానని, గెలిపించిన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళతో అందించి గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాధవి తెలిపారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గల్లా మాధవి



చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాళహస్తి సత్యనారాయణ తదితరులు

చంద్రబాబుకు పోలీసు అధికారుల సంఘం నేతల శుభాకాంక్షలు

గుంటూరు, ఏప్రిల్ 21 : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఉండవల్లిలోని కార్యాలయంలో ఏపీ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, సత్య ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ అధినేత కాళహస్తి సత్యనారాయణ, పలువురు రిటైర్డ్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

నవ్వుల్లో ముంచెత్తిన హాస్యవల్లరి



హాస్య నాటికలో ఓ దృశ్యం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21 : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గుంటూరు హ్యూమర్ క్లబ్ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రదర్శించిన 113వ హాస్యవల్లరిలోని లఘు నాటికలు ప్రేక్షకులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ జంపని కిషోర్ బాబు అధ్యక్షత వహించారు. సభలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి షేక్ లాల్ వజీర్, డాక్టర్ ఎస్.హరిప్రసాద్, డాక్టర్ మొవ్వా మాలతీదేవి, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, అత్తలూరి నాగజ్యోతి పాల్గొన్ని హ్యూమర్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. సభానంతరం డాక్టర్ ఎస్.హరిప్రసాద్ బృందం ప్రదర్శించిన పలు లఘు హాస్య నాటికలు, గుంటూరు హ్యూమర్ క్లబ్ వారు ప్రదర్శించిన 'పుట్టుక్కు జరజర దుబుక్కుమే' హాస్యనాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. నాటికలో రమేష్, నాగజ్యోతి, ప్రొఫెసర్ జె.కిశోర్‌బాబు, ఏ.రాజశేఖర్, డాక్టర్ కె.కళాధర్, పి.మంగయ్య నటించారు.

ఇండియా కూటమితోనే ప్రత్యేక హోదా

● ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21 : ఇండియా కూటమితోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, అమరావతి అభివృద్ధి సాధ్యమవుతుందని గుంటూరు పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం కూటమి నాయకులతో కలిసి నగరంలోని ఏటీ అగ్ర హారం, సీపీఐ కాలనీలో పర్యటించారు.. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ 23న జరిగే నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటా మాల్యాద్రి, మేడా హనుమంతరావు, రావుల అంజిబాబు, రెడ్డయ్య, షేక్ అమీర్ వలీ, నూతలపాటి చిన్నా, జగన్నాధం, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న జంగాల అజయ్‌కుమార్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, ఏప్రిల్ 21: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రెడ్డిపాలెం, శారదాకాలనీ, ఆదిత్యనగర్, రాజీవ్‌గాంధీనగర్, శివనాగరాజుకాలనీ, హిమనీనగర్, బాలాజీనగర్, మల్లికార్జునపురం, విజయా డి జిటల్స్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ టి.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

జూదరుల అరెస్టు

గుంటూరు, ఏప్రిల్ 21 : లాలాపేట, నల్లపాడు పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పేకాట స్థావరాలపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటుకూరు రోడ్డు లారీ స్టాండ్‌లో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.6,500లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సుబ్బారెడ్డినగర్‌లో పేకాట ఆడుతున్న స్థలం వద్ద ఆకస్మిక దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11,100 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు నల్లపాడు పోలీసులు తెలిపారు.

ఉరకలెత్తిన ఉత్సాహం

● తరలివచ్చిన క్రికెట్ అభిమానులు

● ఫ్యాన్ పార్క్ అట్టహాసంగా ముగింపు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21: స్థానిక బ్రాడీపేటలోని ఎల్ఈఎం మైదానం వేదికగా రెండురోజుల పాటు జరిగిన ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ అట్టహాసంగా ముగిసింది. ఆదివారం కోల్‌కత్తా నైట్ రైడర్స్- రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్-గుజరాత్ టైటాన్స్ రెండు మ్యాచ్‌ల కోసం అభిమానులు పోటెత్తారు. సెలవు దినం కావడంతో కుటుంబ సమేతంగా ప్రత్యక్ష ప్రసారం వీక్షిస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ప్రతి ఏడాది ఈ తరహా నిర్వహిస్తున్న ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. వేదిక ఆవరణలో చేపట్టిన వివిధ రకాల ఏర్పాట్లు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఫోర్, సిక్స్ కొడుతున్నా, వికెట్ పడుతున్నా, క్యాచ్‌లు అందుకుంటున్న సమయాల్లో కుర్రకారు కేరింతలు, ఈలలతో మైదానం హోరెత్తింది. అలాగే అభిమానులు, రిజిస్ట్రేషన్ చేయించుకున్న లక్కీ డిప్ విజేతలకు ప్రముఖ వైద్యులు వెలమ మహేష్, రామ తారక్‌నాథ్‌లు బహుమతులు అందజేశారు. ఫ్యాన్ పార్క్ ఏర్పాట్లును బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ అల్విన్ గైక్వాడ్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణమూర్తి, సభ్యులు సాయిరాం, రమణశర్మ, శరత్‌కుమార్, స్థానిక పోలీసులు, అధికారులు పర్యవేక్షించారు.



ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షిస్తున్న క్రికెట్ అభిమానులు

ఇంట్లో నగదు, నగలు చోరీ..

రెంటచింతల, ఏప్రిల్ 21: మేజర్ పంచాయతీ రెంటచింతల పరిధిలోని లూర్దుమాత చర్చి సమీపంలో ఓ గృహంలో దొంగలు చొరబడి బీరువాను పగలగొట్టి నగదును వెండిని దోచుకున్న సంఘటన జరిగింది. గుండా రమేష్, సత్యవతిలు ఈనెల 18 రాత్రి తిరుమల వెళ్లారు. 21న ఇంటికి చేరి పరిశీలించగా గడ్డపారతో తలుపులు,బీరువాను పగలగొట్టారు. సుమారు రూ.85 వేలు నగదు, 545 గ్రాముల వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు బాధితులు రమేష్ దంపతులు వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి: ప్రవీణ్

అమరావతి, ఏప్రిల్ 21: రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆదివారం సాయంత్రం అమరావతిలో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరయాయరు. ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. గతంలో ఆర్యవైశ్యులను ఇబ్బంది పెట్టిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్యవైశ్యుల వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ఆర్యవైశ్యుల వ్యాపార అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు.

పైపులైను కోసం రోడ్డును తవ్వారు.. వదిలేశారు

● కాంట్రాక్టర్ నిర్వాకంతో ప్రమాదాలు

గుంటూరు(విద్య), ఏప్రిల్ 21 : అది నిత్యం రద్దీగా ఉండే రాష్ట్ర రోడ్డు. దీనిపై పైపులైను కోసం అడ్డంగా తవ్విన కాంట్రాక్టర్ తరువాత దాని మరమ్మతుల గురించి మరిచిపోయాడు. దీంతో నిత్యం ఈ రోడ్డు ప్రమాదాలకు నెలవుగా మారింది. స్థానిక చుట్టుగుంట సమీపంలోని (నల్లపాడు సబ్‌స్టేషన్ ఎదుట) ఉన్న హనుమాన్‌నగర్ మూడు లైనులకు నీటి పైపులైన్ అనుసంధానం కోసం రోడ్డును కార్పొరేషన్ కాంట్రాక్టర్ తవ్వించాడు. పైపులైను వేయడం పూర్తయిన తరువాత గుంతల్ని ప్యాచ్ వర్కు చేసి పూడ్చాల్సి ఉంది. అయితే ఆలా చేయకుండా గుంతల్లో డస్ట్ వేయడంతో రోడ్డులో మూడు, నాలుగు చోట్ల కోతకు గురై భారీ గోతులుపడ్డాయి. దీంతో గోతుల్ని తప్పించే క్రమంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా గోతులకు ప్యాచ్‌వర్కు ద్వారా మరమ్మతులు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



హనుమాన్‌నగర్ 3వలైను వద్ద కోతకు గురైన రోడ్డు



హనుమాన్‌నగర్ 1,2 లైను వద్ద డస్ట్‌పోసి వదిలేసిన చిత్రం

ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21 : స్థానిక కొరిటెపాడు గాంధీ బొమ్మ సెంటర్, శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాలతో విశేష అభిషేకం, అలంకార పూజ తదితర కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం వేళలో కోదండ రామునికి ఊంజల్ సేవ, పవళింపు సేవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ కొమ్మినేని శివ కోటేశ్వరరావు(బాబు), ఉపాధ్యక్షుడు కిలారి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి కొమ్మినేని ప్రసాద్, సభ్యులు కే.కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, పి.శ్రీనివాస్, కిలారి రత్తయ్య, సీతారామయ్య పర్యవేక్షించారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

స్థానిక కొరిటెపాడు గాంధీ బొమ్మ సెంటర్ కోదండ రామాలయంలో స్వరరాగ సుధా ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున ఏర్పాటు చేసిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు కేవీ సాయిబాబా శర్మ, నరసింహారావు పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. కీ బోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖ శర్మ వాయిద్య సహకారం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.



ఊంజల్‌సేవ ను నిర్వహిస్తున్న వేద పండితులు

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులోని శ్రీ గోదాదేవి, శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ వైకుంఠ శ్రీనివాసమూర్తి దేవాలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తిప్రపత్తులతో ఆలయ కమిటీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమాలు జరిపించారు. ధ్వజస్తంభం ప్రతిష్ఠ కావడంతో స్థానిక ప్రజలు తమ ఆడబిడ్డలు, పిల్లలను కార్యక్రమానికి ఆహ్వానించి వారికి నూతన వస్త్రాలను ప్రదానం చేసి ఆశీర్వదించారు. కాగా వేలాదిమందికి ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు రోజుల పాటు జరి గిన ఉపాలయాల ప్రారంభోత్సవం, ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు నిమ్మల రమణ, తోట రామకృష్ణ, తోట సాయిబాబు, అప్పిశెట్టి రంగా, సెంట్రింగ్ బాబు, తిరు మలశెట్టి భరత్‌కుమార్, తిరుమలశెట్టి కుమార్, రమ్య, కమలాదేవి తెలిపారు.



ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 21 : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజస్వామి కళా వేదికపై గాయత్రి మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో మాసోత్సవాల్లో భాగంగా భక్త జ్ఞానానంద తీర్థ జయంతి మహోత్సవం సందర్భంగా ఆదివారం సంగీత సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ టి.చంద్రశేఖరరెడ్డి, ఆత్మీయ అతిథిగా మాజీ చీఫ్ జియోలజిస్ట్ ఓఎన్‌జీసీ ఓగిరాల రామకృష్ణ పాల్గొన్నారు. రాష్ట్ర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ డైరెక్టర్ మేరిగ విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అతిథులు, సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ, ప్రధాన కార్యదర్శి ఏంవై శేషురాణి కలిసి గానకళా ప్రవీణ విదుషి డాక్టర్ దుడ్డు రాధికకు శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ మెమోరియల్ అవార్డు అందజేశారు. అనంతరం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరీలో దుడ్డు రాధిక ఓగిరాల వారి రచనలతో పాటు అనేక వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలపించి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై బీవీ దుర్గాభవాని విజయవాడ, మృదంగంపై ఎన్‌ఎస్ కళ్యాణరామన్ విజయవాడ, ఘటంపై ఎం.హరిబాబు వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమాలను సంస్థ కార్యవర్గం పర్యవేక్షించారు.



డాక్టర్ దుడ్డు రాధికను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఫోన్ కాల్స్, వాయిస్ మెసేజ్‌లపై నియంత్రణ విధించాలి

గుంటూరు, ఏప్రిల్ 21 : సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు కోసం ప్రధాన రాజకీయ పక్షాల ఫోన్‌కాల్స్, వాయిస్ మెసేజ్‌లపై ఎన్నికల కమిషన్ నియంత్రణ విధించాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులపై విమర్శలు చేసే పాటలు, వాయిస్ మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్‌తో ప్రజల్ని ఇబ్బందులు పెట్టేలా ఉన్నాయన్నారు. మీడియా మానిటరింగ్ కమిటీ పేరుతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలపై ఆంక్షలు అమలు చేస్తున్న ఎన్నికల అధికారులు సోషల్ మీడియాపై ఎటువంటి నియంత్రణ అమలు చేయటం లేదని విమర్శించారు. వీటిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసీపీలో చేరిన పలువురు కార్యకర్తలు

గుంటూరు, ఏప్రిల్ 21 : స్థానిక చంద్రమౌళీనగర్‌లోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్, జనసేన పార్టీలు, అలానే 44వ డివిజన్ నుంచి టీడీపీ నాయకులు, కార్యక ర్తలు పలువురు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి మంత్రి రజినీ సమక్షంలో ఆదివారం వైసీపీ లో చేరారు. వా రందరికి మం త్రి కండు వాతో పార్టీ లోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో పలు వురు వైసీపీ కార్పొరేటర్లు, నాయకులున్నారు.

నేడు యరపతినేని నామినేషన్

పిడుగురాళ్ల, ఏప్రిల్ 21: గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావు సోమవారం గురజాలలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం పిడుగురాళ్లలోని దేవాలయాలు, చర్చిలు, మసీదులలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, నమాజ్‌లు నిర్వహిస్తారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా పిడుగురాళ్ల నుండి బయలుదేరి గురజాలకు చేరుకొని నామినేషన్ వేయనున్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

సత్తెనపల్లి, ఏప్రిల్ 21 :స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం నియోజకవర్గ ఎన్నికల అధికారి మురళీకృష్ణ మైక్రో అబ్జర్వర్స్‌కు ఈవీఎంల నిర్వాహణ, పోస్టల్ బ్యాలెట్స్ తదితర అంశాల పై శిక్షణ ఇచ్చారు. మైక్రో అబ్జర్వర్స్ ఇవ్వాల్సిన రిపోర్టుల గురించి ఆయన తెలియ జేశారు.